SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక



సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 18 | సంచిక: 349 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 6 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |


# టీచర్ల ప్రభావం ఎప్పటికీ మరవలేం

## మన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలి

**ఐఐటీ రామయ్య శిక్షణ తీరు అమోఘం**

**ఉపాధ్యాయ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి:** చంద్రబాబు గారూ... మీరు అనుకున్నంత పనీ చేశారు అంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా సంపదను కొల్లగొడుతోందని, కమీషన్ల కోసం ప్రభుత్వ ఆస్తులను తమ వారికి కట్టబెడుతోందని మండిపడ్డారు. ఎన్నికల

మిగతా 5 లో

**ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు**

## సిద్ధం చేయాలి

- హాస్టళ్లతో సమన్వయం చేసుకుంటూ సాగాలి
- జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు : సీఎం

5



# మనకు నూతన విద్యా విధానం కావాలి

## ప్రపంచ దేశాలతో విద్యలో పోటీ పడాలి

- ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడో మారు సీఎం
- తాను అలాగే కావాలని కోరుకుంటున్నా
- గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
- గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్ :** తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర

మిగతా 2 లో

**ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు**

- దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి
- 71 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై అభినందనలు

2



**ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే**

## దుర్మార్గం

- వీఎవో, వీఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర
- భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం
- జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సీఎం

2



**ఉత్తమ ఉపాధ్యాయురాలుగా**

## పవిత్ర అవార్డు స్వీకరణ

2





## భారత్‌తో సంబంధాలు దిగజారాయి

ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

.. వివరాలు 4లో



04

## ఏకరూప పన్ను విధానం అసాధ్యం

జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌లను తీసుకురాలేం

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి




## దేశంలో తొలి టెస్లా కారు విడుదల

తొలికారు కొనుగోలు చేసిన మహారాష్ట్ర మంత్రి

.. వివరాలు 4లో

# కేసీఆరే సుప్రీం

ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన

దెబ్బతిన్న రాష్ట్ర, రైతు ప్రయోజనాలు

పనిపై కాకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా

లండన్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు



బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు.

3



## నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

**రైతులు నిరసన తెలిపితే వేధింపులా**

**రేవంత్‌రెడ్డిపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు.

3లో

తురకపాలెంలో పర్యటించిన

# వైసీపీ బృందం

- వరుస మరణాలపై గ్రామస్థులతో ఆరా
- కలుషిత నీరు కూడా ఓ కారణమని గుర్తింపు
- తక్షణ చర్యలు తీసుకోవాలని అంబటి డిమాండ్



**గుంటూరు :** రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో 3 నెలల్లో 30 మంది చనిపోయిన వారి కుటుంబాలను వైసీపీ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ఒకే లక్షణాలతో ఎక్కువ మరణాలు సంభవించటంతో ఒక్కసారిగా షాక్ అయ్యాను.. జగన్ ఆదేశానుసారం వైసీపీ బృందం వెళ్ళి ఆ గ్రామంలో 15 కుటుంబాలను పరామర్శించాం.. త్రాగు

మిగతా 5 లో


# జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

- అరాచకం కావాలా..అభివృద్ధా అన్నది ఆలోచించాలి
- చాయ్‌పే చర్చ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు మాధవ్

5



## వార్డర్ తల పగులగొట్టి ఇద్దరు ఖైదీల పరారు



**సుత్తితో దాడి చేసిన మాడుగుల చోరీ ఖైదీ**

5



# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పవిత్ర అవార్డు స్వీకరణ

## రాష్ట్రపతి చేతుల మీదిగా అందుకున్న టీచర్

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన విషయం తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా 44 మంది ఎంపికవగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయురాలు మారం పవిత్ర. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేలా చేసేందుకు 'విద్యా వారధి' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు. 'విద్యా వారధి' లో స్కూల్ పిల్లలు అమెరికాలోని విద్యార్థులతో ప్రతి అదివారం సాయంత్రం 7 గంటలకు జూమ్ ద్వారా ఇంటరాక్ట్ అవుతారు. అమెరికాలో విధ్యా బోధన తీరు, పదో తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత ఎటు-వంటి ప్రవేశ పరీక్షలు ఉంటాయి మొదలైన విషయాలను అక్కడి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకుంటారు. జీవశాస్త్రంలో ఆమె బోధన వినూత్నంగా ఉంటు-ందని విద్యార్థులు తెలిపారు. ప్రతి పాఠ్యాంశాన్నీ విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు- వివరిస్తారు. ప్రయోగాల్లో సాంకేతికతను వినియోగిస్తారు. విద్యార్థులు శ్రద్ధగా వినడంతో పాటు- ప్రయోగాలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు. 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు. టె-క్ మహీంద్ర సైన్స్ అండ్ -టె-క్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్‌ఫార్మింగ్ అవార్డు. 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీ-చర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. 2023-24లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందారు. ప్రస్తుతం 2025లో జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారం పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి, తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీ-చర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బీఈడీ, డీఈడీ పూర్తి చేసి 2008 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జడ్పీహెచ్, ఆ తర్వాత గడ్డిపల్లి జడ్పీహెచ్‌లో, ప్రస్తుతం పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

# అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రిగారు అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువులు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేపట్టిన పంపిణీ విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మండలానికి ఒకటి లేదా రెండు PACS మాత్రమే ఉన్న ప్రాంతాలలో రైతు వేదికలను వాడుకొని గ్రామాల వారీగా, పాస్ పుస్తకాల ఆధారంగా ఒక రోజు ముందుగానే గ్రామాల వారిగా టోకెన్లు జారీ చేసి రైతులకు ఎరువులు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగానే టోకెన్లు ఇవ్వడం ద్వారా రైతులు ఇబ్బందులు లేకుండా యూరియా పొందగలుగుతున్నారని మంత్రి తెలిపారు. ఈ పంపిణీ ప్రక్రియలో ఎక్కడా అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కోఆపరేటివ్ మరియు మార్క్‌ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించామని, పోలీస్ మరియు విజిలెన్స్ విభాగాలతో కూడిన పర్యవేక్షణ వలన ఎక్కడా బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల గారు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు రాష్ట్రంలో యూరియా పరిస్థితులను కేంద్ర మంత్రులు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వానాకాలం సాగు విస్తారంగా సాగుతున్న ప్రస్తుత సమయంలో రైతులు యూరియా ఎరువుల కొరతను ఎదుర్కొంటున్నారని మంత్రి సోదాహరణంగా వివరించి, వచ్చే 20 రోజుల్లో 2 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాలని గట్టిగా కోరారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, తూర్పు తీరంలోని వివిధ నౌకాశ్రయాలకు రానున్న నాలుగు దిగుమతి నౌకల నుండి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయం వల్ల రైతులు ప్రస్తుత పంట దశలో సకాలంలో ఎరువులు పొందగలుగుతారని మంత్రి వెల్లడించారు. దిగుమతి సరఫరా కాకుండా, RFCL మూత పడటంతో కేంద్రం దేశీయ తయారీ యూనిట్ల నుండి కూడా అదనంగా 30,000 మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు. దీని వలన రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుందని మంత్రి తుమ్మల గారు స్పష్టం చేశారు. అంతేకాకుండా, రామగుండం RFCL ఎరువుల కర్మాగారం నిలిచిపోయిన కారణంగా రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోనికి తీసుకొని వెంటనే ఉత్పత్తి ఆరంభించేలా చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర మంత్రులను కోరడం జరిగింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వచ్చే 3,4 రోజుల్లో యూనిట్ తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఎరువుల లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి పేర్కొన్నారు. నిన్న ఢిల్లీలో మన కార్యదర్శిగారు కేబినేట్ సెక్రటరీని కలసి వచ్చే 20 రోజుల్లో రోజుకు కనీసం 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున 2 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాలని గట్టిగా కోరినట్లు వివరించారు.

రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, ఒకేసారి అధిక మొత్తంలో నిల్వ చేసుకోవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరా వేగవంతం చేయాలని కేంద్రాన్ని వరుసగా విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు.

# తెలంగాణకు నూతన విద్యావిధానం

మొదటి పేజీ తరువాయి

కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు- సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్లాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి




వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు. చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

# ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

## జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్‌ఏలను



తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు-కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు. ధరణి వల్లే సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జీపీవోలు అందుబాటులో ఉండాలి. సాదాబైనామాల సమస్యలను అధికారులు పరిష్కరించాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏ చిన్న లోపం లేకుండా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా భూభారతి చట్టం తయారుచేశామని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదవాడి భూములకు భరోసా ఇచ్చేలా ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. ధరణి ద్వారా ఏర్పడిన సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించలేదు. భూ భారతి చట్టం చేసే సమయంలో సీఎం నిద్రలేని రాత్రులు గడిపారు. మా ప్రభుత్వంలో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరించారు. ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కరించాం. చెప్పిన మాట వినలేదని గత ప్రభుత్వాధినేత గ్రామ రెవెన్యూ వ్యవస్థను రోడ్డున పడేశారు. కానీ, ప్రజాప్రభుత్వం మాత్రం గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టింది. డిసెంబర్ చివరిలో భూభారతి వెబ్‌సైట్‌లోని రికార్డులను ప్రింట్ తీసి ప్రదర్శిస్తాంఅని పొంగులేటి తెలిపారు.

# ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు



ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

## నలుగురు మావోల దుర్మరణం

**ఛత్తీస్‌గఢ్ :** నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా, ఈ ఘటన శుక్రవారంఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు-, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.



# బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం

- ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన
- విమర్శలతో గోదావరి జలాలు వృధా
- దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు
- పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా
- లండన్‌లో బీఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,సెప్టెంబర్ 5:** బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం అని బీఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనా లు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయా లు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టు-కోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు- అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు -టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవర్‌ని పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. అదేవిధంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంటు- ఇచ్చిండు, నేను 48 గంటలు కరెంటు- ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు- రూ.లక్ష ఇస్తామన్నారు.ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు. ఇప్పుడు రూ.10 లక్షలు తక్కువకు అమ్ముదామంటే ఎవరూ కొనేవాళ్లు లేకుండా పోయింది. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టు-కు నీళ్లు వస్తాయి. సాధారణ వర్షపాతం ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడినుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. . ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి. 37 లక్షల ఎకరాలకు సాగునీరు, 60 శాతం తెలంగాణకు తాగునీరు పరిశ్రమలకు 60 టీ-ఎంసీలు ఇవ్వొచ్చు. కాళేశ్వరంలో 141 టీ-ఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నాడు. రూ.7 వేల కోట్లతో -టె-ండర్లు కూడా పిలిచారు. కాళేశ్వరం కూలిపోతే మల్లన్న సాగర్ నుంచి నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తావు రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశావు. దానికి ఆధారం కాళేశ్వరం, మల్లన్న సాగరే కదా. కాళేశ్వరం లేకున్నా రికార్డ్ పంట పండిందని ఉత్తంకుమార్ రెడ్డి అంటున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ఒక చెరువు దగ్గర ఒక చెక్ డ్యాం కట్టారా?, ఒక ప్రాజెక్టు కట్టారా?, ఒక ఎకరానికి అయినా నీళ్లు ఇచ్చారా అని ఆయనను అడిగా. మరి ఇంత పంట ఎలా సాధ్యమైందని ప్రశ్నించా. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని' హరీశ్ రావు అన్నారు.



# బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

## కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు

ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సీఎం ● పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు.బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# త్వరలో మరో 9వేల పోస్టులు భర్తీ

- డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, సెప్టెంబర్ 5:** వైద్య ఆరోగ్య శాఖలో త్వరలో మరో 9వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ తెలిపారు. శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ, నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేద ప్రజలు నాణ్యమైన ఉచిత విద్యతో పాటు మెరుగైన ఉచిత వైద్య సేవలు ప్రభుత్వపరంగా అందించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న తొమ్మిది వేల పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. త్వరలో వైద్య ఆరోగ్య శాఖలో మరో వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయడం ద్వారా ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక డేకేర్ క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి గ్రామంలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాలు ద్వారా రోగులకు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేలా మొబైల్ వాహనాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ అధికారులు,పంచాయతీరాజ్ ,అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేల్ ఇండియా పోటీలు నిర్వహించాలి: వాకాటి శ్రీహరి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:** తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరినట్లు- మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలతోపాటు- ఆర్థిక సహకారం కూడా అందించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు- పేర్కొన్నారు. త్వరలో మూడు రోజుల పాటు- తెలంగాణలో పర్యటిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్లు- మంత్రి వాకాటి తెలిపారు.



# నిమజ్జనంలో అపశృతి

## ట్రాక్టర్‌ను ఢీకొన్న డీసీఎం.. ఇద్దరు మృతి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5:** జాతీయ రహదారిపై వెళ్తున్న ట్రాక్టర్‌ను డీసీఎం బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా నాచపల్లి గ్రామానికి చెందిన 11 మంది గురువారం అర్ధరాత్రి దాటాక జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బీచుపల్లి వద్ద ఉన్న కృష్ణా నదిలో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌పై గ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలో వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ శివారులో డీసీఎం వాహనం వెనక వైపు నుంచి ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రాక్టర్ ఇంజిన్‌పై డ్రైవర్ పక్కన కూర్చున్న మండ్ల శంకర్ (21), గుప్తా సాయి తేజ (23) అక్కడికక్కడే మృతి చెందారు. విష్ణు, అబ్దుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. డీసీఎం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గానికి చెందినదిగా గుర్తించారు. వాహన డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

# నిమజ్జనానికి వెళ్లిన యువకుడు మృతి

**మెదక్,సెప్టెంబర్ 5 :** జిల్లాలో విషాదం చోటు- చేసుకుంది.. జిల్లాలోని హవేలీ ఘనపూర్ తొగిటలో గణేష్ నిమజ్జనానికి వెళ్లిన యువకుడు కుంటలో శవమై తేలాడు. శుక్రవారంజరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తొగిట గ్రామానికి చెందిన 17 ఏళ్ళ సుధాకర్ అనే యువకుడు శుక్రవారం సాయంత్రం రామస్వామి కుంటలో గణేష్ నిమజ్జనానికి వెళ్ళాడు. నిమజ్జనం అనంతరం కనిపించకుండా పోయాడు. సుధాకర్ కనిపించకుండా పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు గణేష్ మండపం నిర్వాహకులు. నిర్వాహకుల సమాచారంలో గాలింపు చేపట్టిన పోలీసులు రామస్వామి కుంటలో సుధాకర్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు హవేలీ ఘనపూర్ పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. సుధాకర్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గణేష్ నిమజ్జనానికి సందడిగా వెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు చేరడంతో తీవ్ర దుఃఖంలో మునిగి పోయారు తల్లిదండ్రులు. సుధాకర్ ప్రమాదవశాత్తు కుంటలో పడిపోయాడా లేక ఆత్మహత్య చేసుకునేందుకే కుంటలో దూకాడా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.-

# నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు

## రైతులు నిరసన తెలిపితే వేధింపులా

## మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్ 5:** ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టు-కుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు- ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టు-కుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీ-ఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# ఎగువనుంచి ఆగిన వరదనీరు

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత

**నిజామాబాద్, సెప్టెంబర్ 5:** నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు శుక్రవారం మూసివేసినట్లు- ప్రాజెక్టు ఎస్ఇ జగదీశ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎగువ నుంచి 70,188 వేల క్యూసెక్కుల వరద రావడంతో 9 గేట్ల ద్వారా 24 వేల 950 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలామని తెలిపారు. ఉదయం 11 గంటలకు గేట్లను మూసివేసి మిగతా కాలువల ద్వారా నీటి సరఫరా కొనసాగించామని అన్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,091.00 అడుగులు, 80.50 టిఎంసిలు కాగా శుక్రవారం సాయంత్రానికి 1,090.10 అడుగులు 77.289 టిఎంసిల నీరు నిల్వ ఉందని ఎఇఇ అక్తర్ తెలిపారు. వరద కెనాల్‌కు 18 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు- డిఇ గణేశ్ తెలిపారు. కాకతీయ కాలువకు 4,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు కెనాల్స్ ద్వారా నీటిని విడుదల చేయడంతో జలవిద్యుత్ కేంద్రంలోని 4 టర్బయిన్ల ద్వారా 36.45 మెగావాట్ల కరెంటు- ఉత్పత్తి చేశామని విద్యుత్ ఉత్పత్తి ఉపకేంద్రం డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.5486 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అయిందని తెలిపారు. తాగునీటి అవసరాలకు మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 666 క్యూసెక్కుల నీరు విడుదలవుతోందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## సంపాదకీయం



# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

ఒక్కో రైతుది ఒక్కో బాధ.. ఒక్కో గాథ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జివిస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ.. మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జివిస్టీని తీసుకుని వచ్చారు. జివిస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుం టున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపుఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు కాదని రైతులు చెప్తున్నా రు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం పరిశ్రమల శాఖ మంత్రి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.



# పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:** మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరిత మైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు.తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు-విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

# దేశంలో తొలి టెస్లా కారు విడుదల

## కొనుగోలు చేసిన మహారాష్ట్ర మంత్రి




**ముంబై, సెప్టెంబర్ 5:** భారత్‌లో ఇటీవల కార్యకలాపాలు ప్రారంభించిన విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా తాజాగా తొలి కారును డెలివరీ చేసింది. దేశంలో టెస్లాకు తొలి కస్టమర్‌గా మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ నిలిచారు. ముంబైలోని టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో సంస్థ ప్రతినిధులు మోడల్ వై కారు తాళాలను మంత్రికి అందజేశారు. ఈ షోరూమ్‌ను -టెస్లా జులైలో ప్రారంభించింది. టెస్లా కారును డెలివరీ తీసుకున్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత అవసరాల కోసం చేసిన కొనుగోలు కాదని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పర్యావరణహిత లక్ష్యాలకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. విద్యుత్ వాహన వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తాను స్వయంగా కారును డెలివరీ తీసుకున్నట్టు- తెలిపారు. పర్యావరణహిత సుస్థిర రవాణా వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ఈ కారును తన మనవడికి బహుమతిగా ఇవ్వనున్నట్టు- తెలిపారు. రాబోయే పదేళ్లల్లో విద్యుత్ వాహన వినియోగం భారీ స్థాయిలో పెంచాలన్నది మహారాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు ప్రకటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో దాదాపు 5 వేల వరకూ ఈ-బస్సులు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇక టెస్లా మోడల్ వై కారుకు సంబంధించి రెండు వేరియంట్స్ అందుబాటులో ఉన్నాయి. 60కేడబ్ల్యూహెచ్ ఎల్‌ఎఫ్‌పీ బ్యాటరీతో కూడిన రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌ను ఒక్కసారి చార్జ్ చేస్తే గరిష్ఠంగా 500 కిలోమీటర్ల వరకూ ప్రయాణించవచ్చు. మరింత శక్తిమంతమైన బ్యాటరీ కలిగిన లాంగ్ రేంజ్ రియర్ వీల్ డ్రైవ్ వేరియంట్‌తో సింగిల్ చార్జ్‌కు గరిష్ఠంగా 622 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. ఇక టెస్లా త్వరలో ఢిల్లీలో మరో షో రూమ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

# వివాదంగా కేరళ కాంగ్రెస్ పోస్ట్

## బీఆర్‌ను అవమానించడమేనంటూ బిజెపి మండిపాటు

**పాట్నా, సెప్టెంబర్ 5:** సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీలను విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ పెట్టిన పోస్టు వివాదానికి దారి తీసింది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని పేర్కొనడంపై భాజపా మండిపడుతోంది. కేంద్రం జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్నును 40 శాతానికి పెంచింది. బీడీలపై 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ ఓ పోస్టు పెట్టింది. 'బీడీ, బిహార్ బి తోనే మొదలవుతాయి. వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఆ తర్వాత ఈ పోస్టును డిలీట్ చేసింది. ఈ క్రమంలోనే ఇది వైరల్‌గా మారగా.. భాజపా నేతలు దీనిపై భగ్గుమంటున్నారు. ఇది బిహార్ ప్రజలను అవమానించడమేనని మండిపడతున్నారు. బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఈ పోస్టుపై ఎక్స్‌లో స్పందించారు. 'మొదట ప్రధాని మోదీ, ఆయన దివంగత తల్లిని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అవమానించింది. ఇప్పుడు మొత్తం బిహార్‌కే అవమానం జరిగింది. ఇది కాంగ్రెస్ నిజమైన లక్షణం అని అన్నారు. భాజపా అధికార ప్రతినిధి షెహబాజ్ పునావాలా కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ దీన్ని ఆమోదిస్తారా అని ఆయన ప్రశ్నించారు. బిహార్‌కు ఏదైనా మంచి జరుగుతుందంటే.. అది ఆ పార్టీని చిరాకు పెడుతుందని వ్యాఖ్యానించారు.

# భారత్‌తో సంబంధాలు దిగజారాయి

## ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** భారత్-అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు- కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు- సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు- ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# జీఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం

## ఎస్‌బీఐ నివేదికలో అంచనా




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12, 28 శాతం విభాగాలు తొలగించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు. జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది. సవరణకు ముందు జీఎస్టీ రేట్లు- ఐదు శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉండేవి. దాదాపు 295 వస్తువుల జీఎస్టీ రేట్లు- 12 శాతం నుండి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఆ విభాగంలో రి-టైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25-30 బేసిస్ పాయింట్లు- తగ్గొచ్చని రిపోర్ట్ అంచనా. మెుత్తం మీద రిటైల్ ద్రవ్యోల్బణం 2026-27 నాటికి 65-75 బేసిస్ పాయింట్లు- క్షీణించవచ్చని పేర్కొంది.

# 60కోట్ల మోసం కేసు

## శిల్పాశెట్టి దంపతలకు లుకౌట్ నోటీసులు



**ముంబై, సెప్టెంబర్ 5 :** బాలీవుడ్ నటి శిల్పా శెట్టి , ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా దంపతుల కు మరోషాక్ తగిలింది. రూ.60 కోట్ల మోసం కేసులో ఈ స్టార్ కపుల్స్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. పెట్టుబడి పేరుతో భారీ మొత్తంలో మోసం చేశారని శిల్పా శెట్టి దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ముంబైకి చెందిన వ్యాపారి, లోటస్ క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ దీపక్ కొఠారీ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, రాజ్‌కుంద్రా దంపతులపై ముంబయి పోలీసులు లుకౌట్ సర్క్యులర్ జారీ చేసారు. ఓ వాణిజ్య ఒప్పందంతో ముడిపడి ఉన్న వ్యవహారంలో ముంబయికి చెందిన వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారన్న అభియోగాలతో ఈ జంటపై గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆర్థిక నేరాల విభాగ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు ప్రస్తుతం ఈ జంట ట్రావెల్ లాగ్‌లను పరిశీలిస్తున్నట్లు- పేర్కొన్నారు. ఆ సంస్థ ఆడిటర్‌ను సైతం విచారించినట్లు- సమాచారం. కేసు విచారణ సమయంలో దేశం విడిచిపోకుండా ఉండేందుకు లుకౌట్ సర్క్యులర్ జారీ చేస్తుంటారు. ఒప్పందానికి సంబంధించి రూ.60 కోట్లు- మోసం చేశారని శిల్పా శెట్టి, రాజ్ కుంద్రాలపై దీపక్ కొఠారి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు జుహు పోలీసులు ఆగస్టు 14 కేసు నమోదు చేశారు. ఓ వైపు దీనిపై విచారణ జరుగుతుండగా శిల్పా దంపతులు తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తున్నారని అందుకే లుకౌట్ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు- సీనియర్ పోలీస్ అధికారి శుక్రవారం తెలిపారు.

# యాదాద్రీశుడికి ఇంటిని కానుకగా ఇచ్చిన భక్తుడు

**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** ఇటీవల తిరుమల శ్రీవారికి హైదరాబాద్‌కు చెందిన ఓ దంపతులు తమ ఇంటిని విరాళంగా ఇచ్చారు. ఇప్పుడు అదే తరహాలో మరో విశ్రాంత ఉద్యోగి తన ఇంటిని యాదగిరి శ్రీలక్ష్మీనృసింహ స్వామికి కానుకగా అందచేశారు. దీనివిలువ నాలుగు కోట్లు ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి విశేషమైన విరాళాన్ని అందించారు. హైదరాబాద్ తిలక్‌నగర్‌లో 152 గజాల్లో ఉన్న, రూ.4 కోట్ల విలువైన తన మూడంతస్తుల ఇంటిని ఆలయానికి దానం చేశారు. ఆలయ ఈవో వెంకట్రావు సమక్షంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి పేరు మీద చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గురువారం రిజిస్ట్రేషన్ చేయించారు. తర్వాత పత్రాల్ని ఆలయ ఈవో వెంకట్రావుకు అందించారు. ఈ సందర్భంగా ఈవో.. దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానించి, ప్రసాదం అందించారు. దాతను దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యకార్యదర్శి శైలజా రామాయ్యర్ అభినందించారు.

# టీచర్ల ప్రభావం ఎప్పటికీ మరవలేం

మొదటి పేజీ తరువాయి

ఎక్కడా లేవు. ఈ విలువలు కాపాడుకుంటే చాలు..మన పిల్లలు ఏదైనా సాధిస్తారని అన్నారు. అలాగే పిల్లల్లో స్ఫూర్తిని కలిగించేది, మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బయటకు తీసేది గురువులే.

భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడు నా జీవితంలో స్ఫూర్తి నింపారు. నేను నిత్య విద్యార్థిని.. ప్రతి రోజు ఏదో ఒకటి నేర్చుకుంటానని అన్నారు. ఐఐటీ- కోచింగ్ విషయంలో చుక్కా రామయ్య కచ్చితంగా ఉండేవారు. పదివేల మంది దరఖాస్తు చేస్తే వందమందికి ఐఐటీ- శిక్షణ ఇచ్చేవారు. వందకు వందమందినీ ఐఐటీకి పంపేవారు.. అదీ ఆయన గొప్పతనం. ముఖ్యమంత్రిగా నేను సిఫారసు చేసినా సీటు- ఇవ్వబోనని చెప్పేవారు. అందుకే చుక్కా రామయ్య అంటే గౌరవం పెరిగింది.. పిలిపించి మాట్లాడా. మీ కోచింగ్ ప్రత్యేకత ఏమిటని అడిగి తెలుసుకున్నా అని సీఎం తెలిపారు. ఇకపోతే సాధారణంగా రాజకీయ నాయకుల పిల్లలు చదువుకోరు. లోకేశ్ చదువు గురించి నా భార్యే చూసేది.. ఆ క్రెడిట్ ఆమెదే. డీఎస్సీ అంటే ఎప్పుడూ జాప్యం చేయను.. సమయానికి భర్తీ చేస్తా. ఒకప్పుడు టీ-చర్ల బదిలీలు జడ్పీ ఛైర్మన్ చేతిలో ఉండేవి. టీచర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ పక్రియ తెచ్చింది నేనే. కొన్ని ఉద్యోగాల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంపాదిస్తున్నారు. తల్లికి వందనం పేరుతో పిల్లలు చదువుకునేందుకు అండగా ఉన్నాం. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం ఇస్తున్నామని అన్నారు. నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు.. రానివ్వను. ఉద్యోగుల ఆశలు, ఆకాంక్షలు



నెరవేర్చే బాధ్యత నాది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టీ-చర్లు తమ సిలబస్‌ను కూడా రీరైట్ చేసుకోవాలి. పిల్లలకు ఎలాంటి సిలబస్ అవసరమో రివైజ్ చేసుకోవాలి. టెక్నాలజీ విషయంలో నేటితరం పిల్లలు చాలా ఫాస్ట్‌గా ఉన్నారు. సమాజంలో జరిగే మార్పులకు అనుగుణంగా కరిక్యులమ్ ఉండాలి. ఉపాధ్యాయులు కూడా నిత్యం అప్‌డేట్ కావాలి. పిల్లల్లో సృజనాత్మకతను పెంచే బాధ్యత గురువులదేనని అన్నారు.

# ఇంటర్ నుంచే పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

**హాస్టళ్లతో సమన్వయం చేసుకుంటూ సాగాలి**

**జాతీయ విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించేలా తర్ఫీదు**

**ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**



**విజయవాడ :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ చదువుతున్నప్పుడే పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సూచించారు. హాస్టళ్లతో విద్యాశాఖ సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఇటీవల ఐఐటీలకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తనను కలిశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులను ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో అడ్మిషన్లు సాధించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర యూనివర్సిటీకి నాలుగో ర్యాంక్ రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్లు- స్పష్టం చేశారు. పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. అంకితభావంతో పనిచేస్తూ ముందుతరాలకు మార్గదర్శులు కావాలని టీ-చర్లకు సూచించారు. గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ-లో చదువుకోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు ఏర్పాటు- చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫొటోలు ముద్రించాం. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ పేర్లు పెట్టాం. చంద్రబాబు అంటేనే డీఎస్సీ.. డీఎస్సీ అంటే చంద్రబాబు. ఆయన ఆధ్వర్యంలో 13 డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి 1,83,000 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మొన్నటి డీఎస్సీపై 70 కేసులు పెట్టారు.. అయినా వెనక్కి తగ్గలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం అని లోకేశ్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధి

**అత్యవసర సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు**

**ఎయిమ్స్ వైద్యులను రప్పించాలని ఆదేశం**

**అమరావతి :** గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో గత రెండు నెలలుగా సంభవిస్తున్న వరుస మరణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలని, అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు. ఇప్పుడు అనారోగ్యంతో ఉన్న తురకపాలెం గ్రామస్థులకు 'మెలియోయిడోసిస్' వ్యాధి లక్షణాలు ఉన్నట్టు- వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని, 72 గంటల్లో రిపోర్టులు వస్తాయని సీఎంకు తెలిపారు. పశుపోషణ పైనా ఎక్కువ మంది ఆధారపడటంతో పశువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో దయాబెటిస్, హైపర్ -టె-న్షన్, కార్డియాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని, అలాగే అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని, స్టోన్ క్రషర్లు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో వాతావరణ నాణ్యతను కూడా చెక్ చేస్తున్నామని వివరించారు. మొదట జ్వరం, దగ్గు, తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎక్కువ మందిలో సాధారణంగా కనిపిస్తున్నాయని అధికారులు చెప్పారు. యాంటిబయాటిక్స్ ఆరు వారాలు నిరంతరాయంగా వాడటం వల్ల వ్యాధి నియంత్రణలోకి వస్తోందని చెప్పారు. దీనిపైన మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామన్నారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ కూడా పరిశోధన చేస్తోందని తెలిపారు. 'ఎయిమ్స్' సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించాలని, అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# జగన్ నిర్లక్ష్యంతో అమరావతికి దెబ్బ

**కూటమి రాకతో జోరుగా రాజధాని పనులు**

**అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి**

**అరాచకం కావాలా..అభివృద్ధా అన్నది ఆలోచించాలి**

**చాయ్‌పే చర్చ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు మాధవ్**



**విజయవాడ:** జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమరావతి రాజధాని ప్రాంతం బాగా దెబ్బతిన్నదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధాని ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి చెందుతుందని నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిలో వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. త్వరలోనే ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందడం అందరూ చూస్తారని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా ఆలోచనలు చేయాలని సూచించారు. అరాచక పాలన కావాలా.. అభివృద్ధి పాలన కావాలా అనే చర్చ పెట్టాలని కోరారు. ఎవరి హయాంలో ఈ దేశానికి, రాష్ట్రానికి మంచి జరిగిందో మీరే ఆలోచించాలని సూచించారు. ఆత్మ నిర్భర్ భారత్ కోసం అందరం కలిసి అడుగులు వేద్దామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. శుక్రవారం కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను మాధవ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై తమ అభిప్రాయాలను ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. అనేక ఆలోచనలు, చర్చల ద్వారా ఎలాంటి సమస్యకు ఆయినా పరిష్కారం దొరుకుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల నాడీ, వారి సమస్యలను తెలుసుకునేందుకు తాము చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నామని పేర్కొన్నారు పీవీఎన్ మాధవ్. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు, అక్కడి విశిష్టతను గుర్తించి వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. టీ- తాగుతూ... ప్రజల ఆలోచనలు, కూటమి ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలను తెలుసుకుంటు-న్నాం. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో కూడా చెబితే సూచనలు స్వీకరిస్తాం. ప్రజలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను, వారి ఆలోచనలు, సూచనలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతానికి, రాష్ట్రానికి ఇంకా మంచి చేసే అవకాశం ఉంటుంది. జీఎస్టీ పన్నులు తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉపశమనం కలిగించారు. నిత్యావసర వస్తువుల ధరలు బాగా తగ్గడం ద్వారా ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది. సిగరేట్, గుట్కా వంటి మత్తుపదార్థాలకు, లగ్జరీ కార్లకు మాత్రం నలభై శాతం పన్ను పెంచారు. ప్రధాని మోదీ ప్రజల మనిషి... ప్రజల మేలు కోసం ఎప్పుడూ ఆలోచనలు చేస్తారు. గత ఏడాది ఏపీకి పది లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. జాతీయ రహదారుల కనెక్టివిటి, రైలు మార్గాల పెంపుతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటు-ంది. విజయవాడ, గుంటూరు, తెనాలి, అమరావతిలను కలుపుతూ ఓఆర్ఆర్ నిర్మాణం జరుగుతోంది. అన్ని రకాల పరిశ్రమలు ఏపీలో ఏర్పాటు- అవుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా ప్రజల ఆదాయ వనరులు పెరుగుతున్నాయి. 75 వసంతాల స్వాతంత్య్ర కాలంలో ఎంతో పురోగతి సాధించాం. వచ్చే పాతికేళ్లల్లో ప్రపంచంలో మన భారతదేశం మొదటి స్థానంలో ఉండాలనేది మన లక్ష్యం. మన ప్రాంతాల్లో తయారయ్యే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. మళ్లీ దేశ వ్యాప్తంగా స్వదేశీ ఉద్యమం ప్రారంభం కావాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# తురకపాలెంలో పర్యటించిన వైసీపీ బృందం



మొదటి పేజీ తరువాయి

నీటి సమస్యల వల్ల ఇలాంటి పరిస్థితి తలెత్తిందని మా పరిశీలనలో ప్రాథమికంగా తేలింది.. ప్రభుత్వం ఇది కరెక్టా.. కాదా అని తెల్చుకోవాలి అని అంబటి రాంబాబు సూచించారు. ఇక, సంజీవయ్య గుంట అనే ప్రాంతంలో నీరు నిల్వ కావడంతో కలుషితమైతుందని మాజీ మంత్రి రాంబాబు పేర్కొన్నారు. ఆ పాడుబడ్డ గుంట నుంచి నీళ్లను ట్యాంక్ లోకి ఎక్కించారు.. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించలేదు.. మా బృందం వెళ్తుందని తెలుసుకున్న తర్వాత స్థానిక ఎమ్మెల్యే వెళ్ళారు.. గ్రామంలో మంచినీళ్ళు దొరకటం లేదు కానీ మందు మాత్రం విచ్చలవిడిగా లభిస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.. బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తానన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయని అంబటి రాంబాబు ప్రశ్నించారు. యితే, ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే తురకపాలెంలో మరణాలు సంభవించాయని వైసీపీ నేత అంబటి అన్నారు. జనం పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు.. నీరు కలుషితం కావటం వలనే ఇన్ని మరణాలు సంభవించాయి.. అసలు కలుషిత నీటిని ట్యాంకులోకి ఎక్కించిందెవరో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మేము ఈ గ్రామాన్ని పరిశీలించేంత వరకు ప్రభుత్వం మేల్కొనలేదు.. మద్యం బెల్టు షాపులు గ్రామంలో విచ్చలవిడిగా ఉన్నాయి.. మద్యం తాగేవారు ఎక్కువగా చనిపోయారు.. కనీసం కొంతకాలమైనా ప్రభుత్వం మినరల్ వాటర్ ని అందించాలి.. శానిటేషన్ అత్యంత అధ్వాన్నంగా ఉంది.. చనిపోయిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తక్షణం ఆ గ్రామంలోని బెల్టు షాపులను వెంటనే తొలగించాలన్నారు.. ఇక మీదట తురకపాలెంలో ఒక్క ప్రాణం పోయినా సహించేది లేదని మాజీ మంత్రి రాంబాబు చెప్పుకొచ్చారు. అలాగే, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయటం దుర్మార్గం అని మాజీమంత్రి అంబాటి తెలిపారు. చంద్రబాబు తన తాబేదారులకు దోచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. తాను అవినీతి చేసినట్టు- కొన్ని మీడియాల్లో వార్తలు రాశారు.. ఆంబోతులకు ఆవులను సరఫరా చేసే బ్యాచ్ మీరు.. నా మీద విజిలెన్స్ విచారణ అంటూ నానా హడావుడి చేస్తున్నారు.. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు.. మహా అయితే అరెస్టు చేస్తారు అంతేగా?.. అరెస్టు చేసినా భయపడేది లేదు.. ఇరిగేషన్ డిపార్ట్మెరట్ లో కూడా విచారణ చేస్తున్నారు.. నాపై మరో అక్రమ కేసు పెట్టటానికి ఎ÷-లాన్ చేస్తున్నారు.. కోర్టుల్లోనే తేల్చుకుంటా.. లోకేష్ బెదిరింపులకు భయపడే మనిషిని కాదు.. లోకేష్ రెడ్ బుక్ కు మా ఇంట్లో కుక్క కూడా భయపడదు అని అంబటి రాంబాబు వెల్లడించారు.

# వార్డర్ తలపగులగొట్టి ఇద్దరు ఖైదీల పరారు

**సుత్తితో దాడి చేసిన మాడుగుల చోరీ ఖైదీ**

**అనకాపల్లి :** చోడవరం సబ్‌జైలు నుంచి ఇద్దరు ఖైదీలు పారిపోయిన ఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. జైలులో వంట పని కోసం ఖైదీలను బయటకు తీసుకువచ్చారు. ఆ సమయంలో మాడుగుల చోరీ కేసులో రిమాండ్‌లో ఉన్న బెజవాడ రాము అనే ఖైదీ హెడ్‌వార్డర్ రాజుపై సుత్తితో దాడి చేశాడు. అనంతరం రాజు వద్ద నుంచి తాళాలు లాక్కున్నాడు. ఆ తర్వాత ప్రధాన ద్వారంకి తాళం వేసి పారిపోయాడు. అతన్ని వెతికి వస్తానని ఫించన్ డబ్బు కాజేసిన కేసులో రిమాండ్‌లో ఉన్న మరో ఖైదీ పంచాయతీ మాజీ కార్యదర్శి రవికుమార్ కూడా పరార్ అయ్యాడు. తలకు తీవ్రంగా గాయం కావడంతో హెడ్‌వార్డర్ రాజును ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరారైన ఇద్దరు ఖైదీల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# జగన్ సభ్యత్వం రద్దు కావచ్చు



**భీమవరం :** ప్రతిపక్ష హోదా అడుగుతున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ- స్పీకర్ రఘు రామ కృష్ణరాజు హాట్ కామెంట్స్ చేశారు. జగన్ చంటి పిల్లాడని.. చందమామా కోసం మారాం చేసినట్లుగా ఆయన చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. జగన్ 60 రోజులు అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే ఆటోమేటిక్‌గా డిస్‌క్వాలిఫై అయిపోతారని ఎద్దేవా చేశారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్ రాకపోతే పులివెందుల అసెంబ్లీకి బై ఎలక్షన్ వచ్చే అవకాశం ఉండవచ్చని చెప్పుకొచ్చారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా రఘురామ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేలు శాసనసభా సమావేశాలను బహిష్కరిస్తే ఆ పదవికి అర్హత లేనట్లు-గానే భావించాలని పేర్కొన్నారు. వయసులో పెద్దవాడిగా, శాసనసభా ఉపసభాపతిగా సమావేశాలకు జగన్ రావాలని కోరుతున్నానని అన్నారు. ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావడానికి జగన్ సిద్ధమా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారని.. ఆ సవాల్‌ను జగన్ స్వీకరించాలని సూచించారు. వైసీపీ గెలిచిన 11 స్థానాలకు కూడా బై ఎలక్షన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాం



**రాజమండ్రి :** ప్రతిపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్‌కు కూటమి ప్రభుత్వం తోకముడుస్తుందని శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు .. ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఆక్రమాలు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులను చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో లూటీలు గృహ దహనాలు మానభంగాలు జరుగు తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దారుణమైన పరిస్థితులు చోటు- చేసుకుంటున్నాయని విమర్శించారు. ఇలాంటి పద్ధతులు కొనసాగితే మంచిది కాదని హితవు పలికారు. రెడ్ బుక్ రాజ్యాంగాలు పనికిరావని, ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించకూడదని తమ్మినేని సీతారాం అన్నారు.. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖాత్‌లో కలిశారు. ఆయనతో పాటు- కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్.ఆర్ విశ్వనాథన్ , టీటీడీ బోర్డు మాజీ డైరెక్టర్ సి. విష్ణు రెడ్డి ఉన్నారు.. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద తమ్మినేని సీతారాం మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం ఇది రెండోసారి అన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరించి జైల్లో పెడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డి నిర్దోషి , కచ్చితంగా తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకొని బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఎందుకు ? ప్రజాస్వామ్యంలో ఇటు-వంటివి ఏమీ పనికిరావని అన్నారు. ఇది ప్రభుత్వానికి పద్ధతి కాదని, దీనిని సీరియస్ గా పరిగణిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్ కు కూటమి ప్రభుత్వం తోక ముడుస్తుందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలపై అసెంబ్లీలో చర్చించడం ఎందుకు..? అంటూ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు అవుతున్నాయో ప్రజలే చెప్తారని తమ్మినేని సీతారాం అన్నారు.

# ఏపీ సీఎం నారా చంద్రబాబు కొత్త హెలికాప్టర్..?

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు భద్రత, సమయం పాలన దృష్ట్యా కొత్త ఎయిర్



బస్ హెచ్-160 హెలికాప్టర్ ను ఉపయోగిస్తున్నారు.. పాత హెలికాప్టర్ ఎక్కువ దూరం ప్రయాణించ లేకపోవడంతో గతంలో సమయం వృధా అయ్యేది. ఇప్పుడు నివాసం నుంచే జిల్లాల పర్యటనలకు వెళ్తున్నారు. కొత్త ఛాపర్ వల్ల సమయం ఆదా, ప్రయాణం మరింత సురక్షితంగా ఉంటుంది..

# ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఏం పి జి నాగేష్



**ఆదిలాబాద్ సెప్టెంబర్05( సమయం న్యూస్) :** ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన పార్లమెంట్ సభ్యులు నగేష్, శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా,, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డీ, గ్రంథాలయ ఛైర్మెన్.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో PVTG లకు ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంజిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానమంత్రి జన్ మన్ యోజన (PM-JANMAN) కింద గిరిజనులకు (PVTGs) మంజూరైన ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపి , ఎంఎల్ఏ, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు గ్రామాల PVTG లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా గిరిజనుల జీవిత స్థాయిని మెరుగుపర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ మన్ యోజన కింద ఈ ఇళ్ల మంజూరుతో పలు కుటుంబాలు నివాస సమస్య నుండి ఉపశమనం పొందనున్నాయని ఆన్నారు.

ఆదిలాబాద్ నియోజకవర్గానికి చెందిన PVTG లబ్ధిదారులకు మొత్తం 359 ఇళ్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేయబడినవి.

# 48 గంటలు పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్ సెప్టెంబర్05( సమయం న్యూస్).:** హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై పేజ్-1 పథకంలో భాగంగా ముర్మూర్, మల్లారం, కొండపాక పంపింగ్ స్టేషన్లలో 3000 మిమీ డయా ఎమ్.ఎస్. పంపింగ్ మెయిన్‌పై అమర్చబడిన 900 మిమీ డయా వాల్వులు మార్పిడి పనులు జరుగుతున్నాయి.తేది: 09.09.2025, మంగళవారం ఉదయం 6 గంటల నుంచి తేది: 10.09.2025, బుధవారం ఉదయం 11 గంటల వరకు ఈ పనులు జరుగుతాయి. కావున ఈ 48 గంటలు కింద పేర్కొన్న రిజర్వాయర్ పరిధిలోని ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.ఈ కారణంగా క్రింది డివిజన్ ప్రాంతాలకు సూచించిన తేదీలలో నీటి సరఫరా నిలిపివేయబడుతుంది.

1. ఓ అండ్ ఎం డివిజన్- 6 (ఎస్.ఆర్.నగర్): ఎస్.ఆర్.నగర్ సనత్‌నగర్, బోరబండ, ఎస్పీఆర్ హిల్స్, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, వెంకట్రావు నగర్, యెల్లారెడ్డిగూడ, సోమజిగూడ, ఫతేనగర్ సెక్షన్లు, జూబ్లీహిల్స్ కొంత భాగం, తాటిఖానా కొంత భాగం.
2. ఓ అండ్ ఎం డివిజన్- 7: లాలాపేట్ కొంత భాగం, తార్నాకా కొంత భాగం.
3. ఓ అండ్ ఎం డివిజన్- 9: కుకట్‌పల్లి, భాగ్యనగర్, వివేకానందనగర్, యెల్లమ్మబండ, మూసాపేట్, భారత్‌నగర్, మోతీనగర్, గాయత్రీనగర్, బాబానగర్, కెపిహెచ్‌బి, బాలాజీనగర్, హష్మత్పేట్ సెక్షన్.
4. ఓ అండ్ ఎం డివిజన్- 12: చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్‌నగర్, గజులరామారం, సూరారం, ఆదర్శనగర్, భగత్‌సింగ్‌నగర్, జగద్గిరిగుట్ట, ఉషోదయ సెక్షన్.
5. ఓ అండ్ ఎం డివిజన్- 8: అల్వాల్, ఫాదర్ బాలయ్యనగర్, వెంకటాపురం, మాచ్చబోలారం, డిఫెన్స్ కాలనీ, వాజ్‌పేయి నగర్, యాప్రాల్, చాణక్యపురి, గౌతమ్‌నగర్, సాయినాథ్‌పురం సెక్షన్, మౌలాలి రిజర్వాయర్.
6. ఓ అండ్ ఎం డివిజన్- 14: (కాప్రా మున్సిపాలిటీ పరిధి): చర్ల పల్లి, సాయిబాబానగర్, రాధికా సెక్షన్లు, కైలాసగిరి పాత మరియు కొత్త రిజర్వాయర్ ప్రాంతాలు, హౌసింగ్ బోర్డు సెక్షన్, మల్లాపూర్ కొంత భాగం.
7. ఓ అండ్ ఎం డివిజన్- 15: కొండాపూర్, డోయెన్స్, మాధాపూర్ కొంత భాగం, గచ్చిబౌలి కొంత భాగం, నల్లగండ్ల కొంత భాగం.
8. ఓ అండ్ ఎం డివిజన్- 17: హఫీజ్‌పేట్, మియాపూర్ సెక్షన్లు.
9. ఓ అండ్ ఎం డివిజన్- 19: పోచారం.
10. ఓ అండ్ ఎం డివిజన్- 21: కొంపల్లి, గుండ్లపోచంపల్లి, తూముకుంట, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం సెక్షన్, అయ్యప్పకాలనీ రిజర్వాయర్ ప్రాంతాలు.
11. ఓ అండ్ ఎం డివిజన్- 22: నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, గండిమైసమ్మ, తెల్లాపూర్, బోల్లారం, బౌరాంపేట్ సెక్షన్లు.
12. ట్రాన్స్‌మిషన్ డివిజన్- 4: మెఈఎస్, త్రిశూల్ లైన్స్, గన్‌రాక్, హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్, సికింద్రాబాద్ కాంటోన్మెంట్, ఏఐఐఎంఎస్బి బినగర్.
13. గ్రామీణ నీటి సరఫరా (%=ఔా%) ఆఫ్‌టేక్స్: అలేర్ (భువనగిరి), ఘన్పూర్ (మెడ్చల్/శామీర్‌పేట్) ప్రాంతాలు.

కాబట్టి పైన పేర్కొన్న నీటి సరఫరాలో అంతరాయం కలిగే ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వినియోగించుకోగలరని కోరడమైనది.

# వంటేరు ప్రతాపరెడ్డి మాతృమూర్తి అంత్యక్రియల్లో పాల్గొన్న కేటీఆర్





**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 5 :** సిద్దిపేట జిల్లా: మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగదేపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ధైర్యంగా ఉండాలన్నారు కేటీఆర్ తో పాటు సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లు అంతక్రియలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# జిల్లాలోని కేజీబీవీలు ఉత్తమ విద్యా ప్రమాణాలకు ఆదర్శం

- ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని
- సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి
- నివాళులర్పించిన జిల్లా కలెక్టర్





**రామాయణం పేట సెప్టెంబర్05( సమయం న్యూస్).:** రామాయణపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను స్కూల్ పరిసరాల్లోని వసతి గదులు,, ఫర్నిచర్, పారిశుధ్య పరిస్థితులను పరిశీలి ంచారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలి పారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని సూచించారు. ఆయా తరగతులను సందర్శించి విద్యార్థు లతో మాట్లాడి టీచింగ్ విధానం, వారి విద్యాభ్యాసాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ శు భాకాంక్షలు తెలుపుతూ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ గురుతర బాధ్యత నిర్వహిస్తున్నారని కొని యాడారు . అనంతరం రామాయంపేట మున్సిపాలిటీలో గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు

- రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్,
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ డీఈవో, తదితరులు



**హనుమకొండ సెప్టెంబర్05( సమయం న్యూస్):** సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకుని గురు పూజోత్సవం, ఉత్తమ ఉ పాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఈవో వాసంతి, తదితరులు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఉ పాధ్యాయులే తనను ప్రభావితం చేశారని అన్నారు. పాఠశాల నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు తన ఉ పాధ్యాయులు, అధ్యాపకుల బోధనలతో తీర్చిదిద్దడం వల్లనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. జిల్లాలో 1,45,294 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం చాలా గొప్ప విషయం.. అభినందనీయమని అన్నారు. కొన్ని జిల్లాల్లో చదువుకునే వారి సంఖ్య తక్కువ శాతం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి గల కారణాలను గతంలో పరిశీలించిన అనంతరం జిల్లాలో దాదాపు 22 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ డిజిటల్ విద్యా బోధన విధానం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయుల సంఖ్య ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని అన్నారు. శాసనమండలి సమావేశాలలో ఒకరోజు విద్య పైనే సమావేశం పెట్టామని, ఆ సమావేశంలో ముఖ్యమంత్రి సహా పాల్గొన్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమైనరీతిలో ఉపాధ్యాయులు బోధిం చాలన్నారు. స్ఫూర్తిగా నిలిచే ఉపాధ్యాయుల కథనాలను చదివి అదే నమూనాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధనను అందించాలని కోరుకుంటామని అన్నారు. ఎంతోమంది ఉ పాధ్యాయులు తమ ప్రభుత్వ పాఠశాలలకు సదుపాయాలు, విద్యార్థులకు సహాయం చేస్తుండడం చూస్తుంటామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గ నిర్దేశకుడిగా, సలహాదారుగా వ్యవహరించాలని కోరారు. విద్యారంగానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు కావాలన్నారు. జిల్లాలో సైన్స్ ఫెయిర్ బాగా జరుగుతున్నాయని, గతంలో మాదిరిగానే సృజనోత్సవం కార్యక్రమాలను తిరిగి ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన నిర్వహించాలని సూచించారు. సృజనోత్సవం కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి దోహదపడుతు ందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించడానికి, ఎదగడానికి విద్యనే సహాయ పడుతుందని అన్నారు. దేశానికి ఐఏఎస్, ఐపీఎస్, అధికా రులు, వివిధ రంగాల వారిని అందించే విధంగా ఉపాధ్యా యులు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు ఒక్క విద్యారంగంలోనే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. తన దృష్టిలో ప్రతి టీచర్ బెస్ట్ యేనని, ఆర్డినరీ టీచర్ అంటూ ఎవరు ఉండరని అన్నారు. తాను వచ్చినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను చూస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత ప్రతిభను గుర్తించి వారిని ముందుకు నడిపేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. విలువలు కలిగిన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజం బాగుపడాలంటే అది ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమని అన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి మాట్లాడుతూ పాఠశాల విద్యలో హనుమకొండ జిల్లా ముందుందని అన్నారు. జిల్లాలో 873 పాఠశాలలు ఉన్నాయని, ఒక లక్షకు పైగా విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. విలువలతో కూడిన భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉ ందన్నారు. విద్యారంగంలో దేశంలోనే జిల్లాకు మంచి స్థానంలో నిలబెట్టే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో 45 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించామని, 500 వరకు ప్రవేశాలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రవే శాలు పెరగనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల పురోగతికి జిల్లా కలెక్టర్ అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతి వివరాల నివేదికను వివరించారు. సమావేశం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 55 మంది ఉపాధ్యాయులను డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , డీఈఓ వాసంతి శాలువాలు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉ పాధ్యాయ వృత్తి గౌరవాన్ని తెలియజేస్తూ పలువురు ఉ పాధ్యాయులు స్ఫూర్తి గీతాలను ఆలపించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ విద్యార్థినులు చేసిన స్వాగతం నృత్యం ఆకట్టుకుంది. ఈ సమావేశంలో మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ శోభయాత్ర కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**హన్మకొండ సెప్టెంబర్ 05(సమయం న్యూస్).:** వరంగల్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని సెంట్రల్, ఈస్ట్,వెస్ట్ జోన్ల పరిధిలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సం శోభయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మూడు జోన్ల పరిధిలో నలుగురు డిసిపిలు, ఇద్దరు అదనపు డిసిపిలు, 15 మంది ఏసిపిలు, 53 మంది ఇన్స్‌స్పెక్టర్లు, 70 మంది ఎస్.ఐలుతో పాటు ఏ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హెూంగార్డ్స్ తో కలుపుకొని మొత్తం 2100 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని. ఇందులో ప్రత్యేకించి ట్రై సిటి పరిదిలో మొత్తం 1600 మందికి పైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని. శోభయాత్రతో పాటు నిరమజ్జనోత్సవం సజావు కోనసాగేందుకు పెద్ద సంఖ్యలో సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని. వీటి ద్వారా కార్య క్రమ నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని. ముఖ్యంగా గణేష్ శోభయాత్ర నిర్వహించే మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయణ కలగకుండా రేపటి నుండి ట్రాఫిక్ మళ్ళింపు కొనసాగించడంతో పాటు అన్ని ముఖ్యమైన జంక్షన్లతో పాటు ముఖ్యమైన మార్గాల్లో ట్రాఫిక్ సిబ్బంది నియమించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.శోభయాత్రలో తప్పనిసరి పాటించవలసిన సూచనలు:శోభయాత్ర నిర్వహించే నిర్వహకులు సైతం పోలీసులను పాటించాల్సిందిగా పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ నిమజ్జన ఊరేగింపులో శాంతియు-ంతంగా పాల్గొనాలని,నిర్వాహకులు నిమజ్జనం కోసం వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో వుయోగించాలని, డి.జేలు పూర్తిగా నిషేధమని, వాహనాలను ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా నడపాలని,వాహనాలను ప్రార్ధన మందిరాల వద్ద నిలపరాదని, శోభయాత్ర వేళ బానాసంచా కాల్చడం నిషేధమని, శోభయాత్ర కోనసాగే మార్గంలో విద్యుత్తు తీగలను గమనిస్తూ యాత్ర కోనసాగాలని, ముఖ్యంగా నిమజ్జనం ప్రాంతానికి చిన్నపిల్లలను తీసుక వెళ్ళకుండా జాగ్రత్త పడాకలని, అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని , ఎటువంటి " రూమర్స్ " ( పుకార్ల) ను నమ్మరాదని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పు వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. అత్యవసర సమయంలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 100 డయల్ డయల్ చేయాలని. పోలీసులు సూచించిన నిబంధనలు పాటిస్తూ శోభయాత్ర, నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకుందామని పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు.

# చీలికల ఫలితమే కార్మికోద్యమం బలహీనం

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ కౌన్సిల్ సభ్యులు సింగు నర్సింహారావు

### (సమయం ఇంటర్వ్యూలో... )



**ఖమ్మం, సెప్టెంబర్ 5 (సమయం న్యూస్):** దేశంలో తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ సుమారు 105 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన కార్మిక సంఘం ఇది. కొన్ని సంవత్సరాల క్రితం మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా అత్యధికంగా పంజాబ్, హర్యాన, ఉత్తర ప్రదేశ్ రైతులు కొన్ని నెలల పాటు సాగించిన ఉద్యమం విజయం సాధించిన రీతిలో కార్మిక సంఘాలు నాల్గు లేబర్ కోర్ట్ లపై సాగిస్తున్న పోరాటం... విజయవంతం కాలేకపోవడానికి గల కారణంపై అడిగిన ప్రశ్నకు ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ కౌన్సిల్ సభ్యులు సింగు నర్సింహారావు స్పందిస్తూ.. కార్మిక సంఘాలలో, కార్మికులలో వచ్చిన ఫలితమే కార్మికోద్యమం బలహీన పడిందని తెలిపారు. సమయం ఉమ్మడి జిల్లా ప్రతినిధి యండీ.షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కార్మిక సంఘాలు - కార్మికుల ఆంక్షలపై సుధీర్ఘంగా మాట్లాడారు. పాలక వర్గాలే కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడంతో పాలకవర్గాలు అనుకూలంగా తీసుకువచ్చిన చట్టాలపై ఆ సంఘాల కార్మికులు కార్మిక వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన లేక పోవడం ఫలితంగా ఉద్యమం- పోరాటం బలహీన పడుతోందని అన్నారు. అయినప్పటికీ కార్మిక సంఘాలు ఇప్పటికీ బలీష్టంగానే ఉన్నాయని, ఇటీవలే భారతీయ జనతా పార్టీకి సంబంధించిన కార్మిక సంఘం మినహాఇస్తే మిగిలిన కార్మిక సంఘాలన్ని లేబర్ కోర్టులపై దేశవ్యాప్త ఉద్యమం జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే కార్మికుల సంక్షేమ చట్టాలు 41ని సాధించుకున్నామని అన్నారు. ప్రపంచీకరణ మొదలైన 90వ దశకం నుంచి నేటి వరకు సుమారు 22 సంవత్సరాల కాల వ్యవధిలో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై 22 దేశ వ్యాప్త సమ్మెలు జరిగాయని అన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఢిల్లీ కేంద్రంగా రైతులు జరిపిన చారిత్రామ్మక పోరాటం స్ఫూర్తితో కార్మికుల సమస్యపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని నర్సింహారావు అన్నారు. రైతుల పోరాటానికి కార్మిక సంఘాలు సంఘీభావం ప్రకటించడమే కాకుండా మద్దతునిచ్చి, వాళ్ల పోరాటంలో భాగస్వాములు కావడం జరిగిందని అన్నారు. కార్మిక పోరాటంలో కూడా రైతుల సంఘీభావాన్ని, మద్దతును కూడగట్టుకుని ముందుకుపోతామని అన్నారు. పాలకపక్షాల కార్మిక సంఘాల కారణంగా కార్మికులలో చీలికలు వచ్చాయని, ఆ పాలకవర్గాల సంఘాలలో గల కార్మికులు పోరాటంలో పాల్గొనకుండా ఆయా సంఘాల నియంత్రణ, నిర్బంధాలు బలంగా ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పోరుబాటలో కొనసాగుతున్న కార్మిక సంఘాల మనుగడ ప్రమాదకరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రపంచీకరణ, ప్రైవేటీ కరణ, సరళీ కరణ విధానాలు తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో సంఘటిత కార్మికులతోపాటు అసంఘటిత కార్మికులు సైతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని నర్సింహారావు తెలిపారు. శ్రమదోపిడి సంపదను పెట్టుబడిదారులకు ధారబోసే విధంగా పాలకుల విధానాలు ఉన్నాయని, ఈ క్రమంలో కార్మికుల పని గంటలు పెంచడం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాలను అన్ని విభాగాలలో జొప్పించడం మానుకోవాలని కోరారు. అదే విధంగా పెరుగుతున్న ధరల దృష్ట్యం వేతనాలను కూడా పెంచాలని డిమాండ్ చేశారు.

# మూసాపేట లో సెప్టెంబర్ 6 న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొననున్న రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## గృహ ప్రవేశం,పబ్లిక్ మీటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్5(సమయం న్యూస్):** ఈనెల ఆరవ తేదీనమూసాపేట మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం లో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మూసా పేట లో ఇందిరమ్మ గృహ ప్రవేశం చేయనున్న లబ్ధిదారురాలు ఉప్పరిపల్లి ప్రమీల గృహాన్ని,పబ్లిక్ మీటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు.గృహ ప్రవేశంపబ్లిక్ మీటింగ్ వద్ద వేదిక,సీటింగ్ అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వద్ద పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆర్.డి. ఓ నవీన్,గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,తహాశీల్దార్ రాజు పాల్గొన్నారు దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు-సూదన్ రెడ్డి కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు



# సర్వేపల్లి జీవితం నేటి తరానికి ఆదర్శం

**భద్రాద్రి కొత్త గూడెం సెప్టెంబర్ 05(సమయం న్యూస్)**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పిసిసి సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు అన్నారు

. సర్వేపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపక వృత్తి నుండి మొదలైన ఆయన ప్రస్థానం భారత దేశ ఉప రాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎదిగే వరకు సాగిందని, భారత దేశ రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారనీ, అలాంటి విద్యా కోవిధుని జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. విషయ పరిజ్ఞానం సమయస్ఫూర్తి, వాక్చాతుర్యం అత్యుత్తమ బోధన పరిణితి గల సర్వేపల్లి జీవితం నేటి తరానికి దిక్సూచి కావాలని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు



చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎందరో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ ఉద్యోగాలు సంపాదించడానికి కృషి చేసిన గ్రంథపాలకురాలు జి మనీ మృదుల ను సన్మానించడం జరిగినది



జిల్లా కేంద్రం లోని బెల్లూరి అయ్యప్ప ఆలయం లో ఓనం పండుగ వేడుకలుశుక్రవారం వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో ఎంపీ నగేష్ , ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, sp అఖిల్ మహాజన్ లు, ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

# జిఎస్టి తగ్గింపుతో పేదల పక్షపాతి నరేంద్ర మోడీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 5 :** ప్రపంచ దేశాల్లో నిత్యావసర వస్తువులు గగనాన్ని అంటుతున్నా పన్ను భారంతో తమ ప్రజల వెన్ను విరుస్తున్నా.. మన దేశ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశం తో జీఎస్టీ ని తగ్గించినందుకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ గజ్వేల్ రూరల్ మండల బిజెపి ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భైరి శంకర్, బిజెపి సీనియర్ నాయకులు యేల్లు రాంరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, బిజెపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నత్తి మల్లేశం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్, గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, ఎలకంటి సురేష్, మాజీ కౌన్సిలర్ రాంచంద్రా చారి, బుద్ధ మహేందర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్ మడుగూరి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ రూరల్ మండల్ ప్రధాన కార్యదర్శులు బారు అరవింద్, ఇప్ప స్వామి, నాయకులు గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నోజి నీరజ, అయిల మహేందర్, కాశమైన సందీప్ కుమార్,తలారి రాజు,గోపాల్ యాదవ్, కోటే స్వామి, నిరంజన్ రెడ్డి, గజ్వేల్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు సిల్వేరు కుంకుమ రాణి, సందిరి రాజు, గడియారం రాజేశ్వర్ చారి,అభి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ నుండి శోభాయాత్రను పరిశీలించిన సీపీ



**హన్మకొండ సెప్టెంబర్ 05( సమయం న్యూస్) :** గణేష్ నిమజ్జనం మరి శోభాయాత్రకు సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను, నిమజ్జన ప్రాంతాలు, శోభాయాత్ర నిర్వహించే మార్గాలలో ప్రస్తుత స్థితిగతులపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షించారు. నిమర్జనం మరియు శోభాయాత్ర కై ఏర్పాటు చేసిన 583 సీసీ కెమెరాలకు సంబంధించిన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు తిలకిస్తారని సిపి పేర్కొన్నారు.

# యూరియా కోసం మహిళా కొట్లాట

**మహబూబాబాద్ సెప్టెంబర్ 05(సమయం న్యూస్) :** మహిళలు ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం పంచాయతీ పెట్టుకోవడం.. జుట్లు, జట్లు పట్టుకొని కొట్టుకోవడం చూసాం.. కానీ, మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యూరియా బస్తాల కోసం ఇద్దరు మహిళలు జుట్లు, జుట్లు పట్టుకొని పొట్టు.. పొట్టుగా కొట్టుకున్నారు.. ప్రధాన రహదారిపై పొర్లాడుతూ కొట్టుకోవడం అందర్నీ విస్మయ పరిచింది. చుట్టు పక్కల వారు ఆపుతున్నా ఆగకుండా కొట్టుకున్నారు. చివరకు ఇద్దరు వ్యక్తులు ధైర్యం చేసి ఆ ఇద్దరు మహిళలను బలవంతంగా ఆపారు. మహబూబాబాద్ పట్టణం లోని వివేకానంద సెంటర్ లో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ముందు మహిళలు, పురుషులు ఆధార్ కార్డు జిరాక్స్ లు పట్టుకొని పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఒకరికొకరు నెట్టు కోవడంతో స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. ఈ సమయం లోనే ఇద్దరు మహిళలు తీవ్రంగా కొట్టుకున్నారు. ఈ దృశ్యాలు వాట్సప్ లో వైరల్ గా మారాయి.

# ఘనంగా ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం , సెప్టెంబర్ 5 :( సమయం న్యూస్) :** తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలను ఖమ్మం నగరంలో శుక్రవారం ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు షేక్.సర్దార్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉంద న్నారు . అన్ని సంఘాలను కలుపుకుని తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించి ఘనత కోదండరాం కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తరువాత కూడా అనేక సమస్యలపై తన వాణీని వినిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు తిప్పర్తి రామాచారి,నాయకులు జే . మనోజ్, హరీష్, మధు, గోపి, సాయి, హుస్సేన్ పాల్గొన్నగా కళాకారుల బృందం ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు.

# హరీష్‌రావుపై తప్పుడు ఆరోపణలు తగవు

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి



**పటాన్ చెరు,గుమ్మడిదల, సెప్టెంబరు 5 (సమయం) :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావుపై జరుగుతున్న ఆరోపణలకు అసలు స్థానం లేదని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం గుమ్మడిదలలో విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో హరీష్‌రావు పోషించిన కీలకపాత్రను ఎవరూ మరచిపోలేరని గుర్తుచేశారు. హరీష్‌రావు ఎల్లప్పుడూ ప్రజలకు దగ్గరైన నాయకుడిగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కృషి చేశారని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల రూపకల్పనలో ఆయన అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలోనూ ఆయన ముందుండి పనిచేశారని గుర్తు చేశారు. "ఇలాంటి నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేయడం సత్యదూరం. ఇవి ప్రజలు నమ్మే ప్రశ్నే కాదు" అని గట్టిగా అన్నారు. తెలంగాణ ఉద్యమంలో హరీష్‌రావు చూపిన దృఢసంకల్పం, ప్రజలతో కలిసిమెలిసి పోరాడిన తీరు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న ఈ ఆరోపణలు కేవలం ప్రచార యత్నమే తప్ప, తెలంగాణ ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. "వాస్తవాన్ని తెలంగాణ ప్రజలు బాగా తెలుసుకుంటారు. రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారు" అని గోవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**భూపాల పల్లి సెప్టెంబర్05(సమయం న్యూస్) :** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ శుభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులను ఘనంగా జరుపుకుంటూ గణనాథుడి శోభాయాత్ర గంగమ్మ వడికి చేరుతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో శోభాయాత్రను నిర్వహించాలని పిలుపునిచ్చారు. సంప్రదాయాలు, సాంప్రదాయ విలువలు కాపాడేలా ఇలాంటి వేడుకలు 9 రోజులు పాటు భక్తి శ్రద్ధలతో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా నిర్వహించారని తెలిపారు. నిమజ్జనం ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కలెక్టరేట్ సి సూపరింటెండెంట్ ఎన్ శ్రీనివాస్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్** ..''గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ముగించుకొని వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా గణపతుల నిమజ్జనానికి తరలివెళుతున్న సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు సూచనలు చేస్తూ కరెంట్ వైర్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి. చిన్న వాహనాల్లో భారీ విగ్రహాలు తరలించవద్దు. నిపుణులైన డ్రైవర్లను నియమించుకోండి. చెట్ల కొమ్మల అడ్డును ముందుగానే చూసుకోండి. రోడ్లపై గుంతలు ఉన్న చోట నెమ్మదిగా తరలించండి. నిమజ్జనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకండి. నిమజ్జనం కోసం కేటాయించిన మార్గాల ద్వారా మాత్రమే వెళ్లాలి. నిమజ్జన సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, భక్తిశ్రద్ధలతో నిమజ్జన ఉత్సవాన్ని జరుపుకోవాలని ఆశిస్తూ....

మీ శ్రీ కెఆర్ నాగరాజు

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి

# విద్యార్థుల దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులు

- గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- ఆకుతోట ఫంక్షన్ హాల్ లో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవాలు
- ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మేయర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కలెక్టర్ డాక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, తదితరులు



**వరంగల్: సెప్టెంబర్ 05( సమయం న్యూస్) :** తరగతి గదుల్లో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు గురువులని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా వరంగల్ లోని ఆకుతోట ఫంక్షన్ హాల్లో శుక్రవారం మేయర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి లతో కలసి జ్యోతి ప్రజలను చేసి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ విద్యతోపాటు విలువైన జ్ఞానాన్ని నేర్పించేది గురువులని అన్నారు. బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురువుల స్థానం ఎంతో తెలియజేస్తుంది అన్నారు. ఒక విద్యార్థి జీవితాన్ని మారు-స్తుంది చదువు కాదు చదువు నేర్పించే గురువు అని అన్నారు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే గురువుల మనకు జీవితం బోధిస్తారు అన్నారు. గురువు లేకుండా సమాజానికి మార్గం ఉండదని వారి జీవితాలే విద్యార్థులకు బోధనలుగా నిలుస్తాయని, గురువుల సేవలు ఎన్నటికీ మ-రువలేమని తెలిపారు. గురువుల తయారు చేస్తున్న విద్యార్థులే రేపటి డాక్టర్లు ఇంజనీర్లు శాస్త్రవేత్తలు నాయకులు దేశ సేవకులను అన్నారు. విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యా విధానంలో ఎన్నో వినూత్న మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఉపాధ్యాయుల నియామకం చాళ్లల్లో మౌలిక సదు-పాయాల కల్పన చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెంటికన్నా ఎక్కువమంది పిల్లలు ఉన్న 571 గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. నాణ్యమైన భోజనం, యూనిఫామ్ లు, కొత్త డైట్ మెనూ, విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా పేదలందరికీ ఒకే చోట అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయల వ్యయంతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తూ కొత్త విద్య యుగానికి నాంది పలుకుతున్నట్లు అన్నారు. డైట్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను పెంచడం జరిగిందని గుర్తు చేశారు . అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు. వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ప్రతిభావంతులుగా మనందరినీ తీర్చిదిద్దిన గురువులను ఈరోజు స్మరించుకోవడం చాలా ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు. గతంలో టెక్నాలజీ అంతంత మాత్రంగా ఉండేది ప్రస్తుతం టెక్నాలజీ ఉపయోగించి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా పిల్లల అటెండెన్స్ తో పాటు ఉపాధ్యాయుల అటెండెన్స్ కూడా ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని, దీనివల్ల పారదర్శకంగా విద్యాబోధన అందించవచ్చని అన్నారు .ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధనలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు ప్రతి స్కూళ్లలో కంప్లైంట్స్ బాక్స్ తో పాటు ఆరోగ్య రక్ష కార్డులను ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండుటకు ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీని ఆధారంగా విద్యార్థుల పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ గౌరవ మర్యాదలు నేర్పేవారు టీచర్లేనని, అలాంటి క్రమశిక్షణ తో విద్య బోధన అందించే టీచర్లను ఉత్తమ టీచర్లుగా ఎంపిక చేసి వారికి అవార్డులు అందించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. జన్మిఇచ్చిన తల్లిదండ్రులకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో ఉపాధ్యాయులకు అంతకంటే రెట్టింపు గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య పెరుగుతుందన్నారు. విద్య క్రమశిక్షణ సంస్కారం నేర్పేది గురువులని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్య బోధన జరగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసురున్నారని తెలిపారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నేడు ఈ స్థానంలో ఉండడానికి కారణం విద్యను అందించిన గురువులేనని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ3 గారి జీవిత చరిత్ర మనందరికీ ఆదర్శం అని తెలిపారు. అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని, ఉపాధ్యాయుల పిల్లలు ప్రభుత్వ పాఠశాల్లో విద్యాభ్యాసం చేసినట్లయితే విద్య పై నమ్మకం కలిగి పిల్లల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంగ్లీష్ మీడియం బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే సం వత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరు శాతం పెంచుటకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని దీనికి ఉపాధ్యాయ సంఘాలు బాధ్యత వహించాలని కోరారు. అనంతరం వరంగల్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 62 మందిని అతిథుల చేతుల మీదుగా సన్మానించారు. డిఆర్ ఓ వి జయలక్ష్మి, జెడ్పి సీ ఈఓ రామిరెడ్డి, డీఈఓ రంగయ్య నాయుడు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధి కారులు, అవార్డు గ్రహీ తలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
- చిన్న వడ్డేపల్లి ప్రాంతం లో నిమజ్జన ప్రక్రియను ప్రారంభించిన మేయర్, జిల్లా కలెక్టర్...
- అన్ని విభాగాలు సమన్వయం తో పనిచేయాలన్న మేయర్...



**వరంగల్ సెప్టెంబర్:05( సమయం న్యూస్):** నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద లు తెలిపారు. శుక్రవారం వరంగల్ పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద టెంకాయ సమర్పించి నిమజ్జనాన్ని మేయర్ కలెక్టర్ లు సంయుక్తం గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇందుకోసం పది రోజుల ముందుగానే రూ. 1కోటి 20 లక్షలు కార్పొరేషన్ ద్వారా కేటాయించి వివిధ శాఖల సమన్వయంతో పనిచేసేలా ప్రతి డిపార్ట్మెంటును సమన్వయం చేసుకుంటూ లైటింగ్ ఏర్పాట్లు, సివిల్ పనులు, క్రేన్ల ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి నిమజ్జన ప్రాంతం (పాయింట్)లో కార్పొరేషన్ ద్వారా నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని పూర్తిస్థాయిలో నిమజ్జనం అయ్యే విధంగా వారు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారని నిమజ్జన ప్రాంతంలో మత్స్యశాఖ ద్వారా గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులను కూడా అందుబాటులో ఉంచామని కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ లో ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని, పోలీస్ ఇరిగేషన్ మైన్స్ ఫిషరీష్ కార్పొరేషన్ తో సహా అన్ని విభాగాల అధికారుల సమన్వయం తో అత్యంత భక్తి శ్రద్ధలతో పండగ వాతావరణం లో నిమజ్జనం శనివారం మధ్యాహ్నం వరకు జరుగుతుందని సాంప్రదాయం గా చిన్న వడ్డేపల్లి చెరువులోని నిమజ్జనాన్ని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని, నిమజ్జనం సందర్భంగా టెంకాయ సమర్పించి ప్రారంభించడం జరిగిందని మేయర్ తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ప్రధాన 17 చెరువులలో 6500 విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చిన్న వడ్డేపల్లి చెరువులోనే 4000 విగ్రహాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ఏడు క్రేన్లు ఏర్పాటు చేసి షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని అన్నారు. ఉర్సు గుట్ట చెరువులో వెయ్యి విగ్రహాల వరకు, గురజాల చెరువు నర్సంపేటలో, పర్వతగిరి చెరువుల్లో నిమజ్జనంకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఒక క్రేన్ కి మూడు షిఫ్ట్ లలో 30 మంది ఇరిగేషన్ అధికారులను చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలను స్పెషల్ ఆఫీసర్లను నియమించి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద ఇరిగేషన్ , పారిశుద్ధ్య, మత్స్యశాఖలకు చెందిన సిబ్బంది మూడు షిఫ్ట్ లలో పని చేస్తారన్నారు. 71 గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్ నియంత్ర జరిగేలా శాఖ సహకారంతో చర్యలు తీసుకుంటున్నాను అన్నారు. ఫిషరీస్, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ , బల్దియా అధికారుల తో పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని శనివారం ఉదయం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశం ఉందని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కమిషనర్ చాహేత్ బాజ్ పాయి మాట్లాడుతూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో ఏడు క్రేన్లను నిమజ్జనానికి అందుబాటులో ఉంచామని వరంగల్ పరిధికి సంబంధించి సుమారు వెయ్యి విగ్రహాలు నిమజ్జనానికి ఇక్కడికే వస్తాయని అధికారులు సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులను కేటాయించడం జరిగిందని రాత్రి వేళలో కూడా నిమజ్జనం జరుగుతుందని కావున అధికారులు కూడా అందుబాటులో ఉంటారని రాత్రి మొత్తం కూడా నిమజ్జనం కొనసాగుతుందని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావేటి కవిత బస్వరాజు కుమారస్వామి, డి సి పి. షేక్ సలీమా,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏ సి పి శుభం,ఇరిగేషన్ బల్దియా ఈ ఈ లు కిరణ్ భీమ్ రావు ఎం హెచ్ ఓ డా.రాజేష్ ట్రాఫిక్ ఏ సి పి సత్యనారాయణ తహసిల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.


# ఉపాధ్యాయుల విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి

- పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.
విద్యార్థులకు సంపూర్ణ విద్యను అందించాలి.
- ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి
- నిర్మల జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్.




**సంగారెడ్డి సెప్టెంబర్ 5 (సమయం న్యూస్) :** ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రధాన కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ– ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి అని తమ విద్యార్థులకు సంపూర్ణ బోధనను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో బోధన సవాలుతో కూడుకున్నదని ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా కొత్త కొత్త విషయాలను నేర్చుకున్నప్పుడే విద్యార్థులకు సులభంగా అన్ని అంశాలను బోధించగలుగుతాడన్నారు. ప్రభుత్వపరంగా పాఠశాలలలో మౌలిక అవసతుల మెరుగు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.బోధనకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సంపూర్ణ విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గతంలో లా కాకుండా ప్రభుత్వం పాఠశాల మెయింటెనెన్స్ నిధులు సకాలంలో విడుదల చేస్తున్నదని ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువ లేనిదే అని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.మన సమాజంలో ఉపాధ్యాయునికి తల్లి దండ్రుల తర్వాత స్థానం ఇవ్వబడింది అన్నారు . రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగు కోసం కృషి చేస్తున్నది అన్నారు. ప్రైవేటు పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి సత్కరించారు. జిల్లా విద్యా ధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని వివిధ ఉపాధ్యాయుల సం ఘాల నాయకులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# అత్యాధునిక వైద్య సేవలు క్లిష్టమైన ఆపరేషన్లు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి



- సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్

**పెద్దపల్లి: సెప్టెంబర్ 5(సమయం న్యూస్) ::** గోపయ్య పల్లి గ్రామానికి చెందిన దుర్గం మహేందర్ అనే ప్లంబర్ కార్మికుడు ప్లంబింగ్ పని చేస్తూ కట్టర్ వల్ల అతని ఎడమ పాదం తెగిపోయి మరియు లోపల నరాలు కూడా తెగి మొత్తం పాదం నుజ్జు నుజ్జు అవడం జరిగింది. వెంటనే అతనిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఇలాంటి గాయం చాలా జటిలము మరియు శస్త్ర చికిత్స చేయడం కూడా చాలా రిస్క్ తో కూడుకున్నది. అయినప్పటికి ఎముకల వైద్య నిపుణులు అయినా డా. కె. శ్రీనివాస్ రెడ్డి గారు త్వరగా స్పందించి ఆ పేషెంట్ కు తెగిన నరాలను అతికించి, విరిగిన ఎముకలను కూడా అతికించడం జరిగింది. ఇలాంటి అరుదైన మరియు కష్టమైన ఆపరేషను మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం జరిగింది. కావున పెద్దపల్లి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలను వినియోగించుకోవాలి అని అస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు అలాగే అరుదైన శస్త్ర చికిత్స చేసిన డా. కె. శ్రీనివాస్ రెడ్డి మరియు డా. కృష్ణ వేణిల వైద్య బృందాన్ని అభినందించడము జరిగింది. అలాగే ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ విజయరమణ రావు గారు కూడా వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలిపారు.

# ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటు

- ఎల్లయ్య పార్తివ దేహానికి ఘన నివాళులు అర్పించిన స్థానిక ఎమ్మెల్యే



**పటాన్ చెరు, సెప్టెంబర్ 5 (సమయం) :** కార్మిక నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య గారి మరణం కార్మిక రంగానికి తీరని లోటని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎల్లయ్య గారి మరణ వార్త తెలిసిన వెంటనే అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలో గల ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. బిహెచ్ఎల్ తో పాటు వివిధ పరిశ్రమల్లో కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం తుదికంటూ పోరాడిన మహోన్నత నాయకుడు ఎల్లయ్య అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నియోజకవర్గ పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

# హైదరాబాద్‌లో 1000 ఏళ్ల రామయ్య విగ్రహం. ఈ ఆలయం తప్పక దర్శించాలి.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 5 సమయం న్యూస్.:** అమ్మపల్లి రామాలయాన్ని 13వ శతాబ్దంలో వేంగి రాజులు నిర్మించారు, కానీ ఈ విగ్రహం 1000 సంవత్సరాల పురాతనమైనది. ఈ ఆలయం ఏడు అంతస్తుల పెద్ద గోపురంతో అలంకరించబడింది,ఇది తెలుగు అభిమానులలో చాలా ప్రసిద్ధి చెందింది. గోపురం ద్వారం పైన విష్ణువు నిద్రిస్తున్న భంగిమలో ఉన్న పెద్ద చిత్రం ఉంది.గోపురం తర్వాత ఆలయం చుట్టూ పెద్ద కారిడార్ ఉన్న ప్రధాన ఆలయం ఉంటుంది. దాని మకర తోరణంతో కలిసి ఉన్న సీతారామ లక్ష్మణులు విగ్రహాలు ఒకే నల్లటి రాయితో అందంగా రూపొందించబడ్డాయి. సాధారణంగా రాముడితో పాటు వచ్చే ఆంజనేయుడు గర్భగృహంలో కనిపించడు. బదులుగా, ఆంజనేయ స్వామి విగ్రహం శ్రీరాముడికి ఎదురుగా ధ్వజ స్థంభం దగ్గర ఉంచబడింది.చాలా పురాతనమైన ఒక పెద్ద కోనేరు ఈ ఆలయంలో ఉంది. ఈ కోనేరు చుట్టూ పోర్టికోలు ఉన్నాయి. ఒకప్పుడు యాత్రికులకు ఆశ్రయం కల్పించాయి.కోనేరు పరిసరాలు కొబ్బరి చెట్లతో నిండి ఉన్నాయి. ఆలయానికి ఎదురుగా ఒక మండపం ఉంది.టాలీవుడ్ చిత్ర పరిశ్రమ అమ్మపల్లి ఆలయాన్ని ప్రేమిస్తుంది. ఇక్కడ రికార్డ్ చేయబడిన లు శ్రీ సీతా రామ స్వామి ఆశీస్సులతో విజయవంతమవుతాయని వారు నమ్ముతారు. ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో శ్రీరామ నవమిని ఎంతో వేడుకగా జరుపుకుంటారు.హైదరాబాద్ నగరం నుంచి మెహదీపట్నం ద్వారా ఆలయానికి చేరుకోవడానికి, శంషాబాద్ బేగంపేట జంక్షన్ వద్ద కుడి మలుపు తీసుకొని 5 కి.మీ. డ్రైవ్ చేయాలి. మీరు %ూ==% తీసుకుంటే, శంషాబాద్ విమానాశ్రయం నిష్క్రమణ తీసుకొని, శంషాబాద్ పట్టణం వైపు వెళ్లి బస్ స్టాప్ జంక్షన్ వద్ద ఎడమ మలుపు తీసుకోవాలి. ఆలయం ప్రధాన రహదారికి దగ్గరగా ఎడమ వైపున ఉంది.

# పశువుల నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ఫిలిప్పైన్స్ దేశస్థులు.



**జనగాం సెప్టెంబర్ 05(సమయం న్యూస్) :** శుక్రవారం లింగాల ఘనపూర్ మండలం లోని నవాబ్ పేట గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల నిర్వహణ తీరును పరిశీలించేందుకు పిలిపెన్స్ దేశానికి చెందిన డాక్టర్ ఫ్రాన్సిస్ డాక్టర్ లోవేల్ లు జనగామ జిల్లా అధికారులతో కలిసి పశువుల సంత ను సందర్శించారు. 'బ్యూరో ఆఫ్ ఎనిమల్ ఇండస్ట్రీ'(బి. ఏ. ఐ.) ఆధ్వర్యంలో విదేశీ డాక్టర్లు పశువులు సంత ను సందర్శించి నిర్వహిస్తున్న లావాదేవీలు పశు వైద్య ప్రజారోగ్య వ్యవస్థ లను గురించి జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంతేగాక పశువు వ్యాధుల నియంత్రణ యాజమాన్య పద్ధతులు పశు రవాణాకు సంబంధించిన విధివిధానాలను, అందుకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలుసుకొని సంతృప్తి చెందారు.ఈ పర్యటనలో ఆపేడా ఈజిఎం భారత దేశ పస్మాంస ఎగుమతి దారుల అధ్యక్షులు అఫ్జల్ అజీజ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ రావు, డాక్టర్ దేవేందర్, డాక్టర్ భగవాన్ రెడ్డి, డాక్టర్ సాయి కార్తీక్, "అలన" పశు వైద్యశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి జలమండలి తాగునీటి శిబిరాలు

**భక్తుల కోసం 123 వాటర్ క్యాంపులు..**

**35 లక్షల వాటర్ ప్యాకెట్లు**

**అధికారులతో ఎండీ అశోక్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్**




**హైదరాబాద్ సెప్టెంబర్ 5 (సమయం న్యూస్) :**వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. రేపు గణేష్ నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో ఆయన డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలతో శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగా 123 ప్రత్యేక తాగునీటి శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు నగర వ్యాప్తంగా నిమజ్జనాల కోసం ఏర్పాటు చేసిన 72 బేబీ పాండ్స్ (నీటి కొలనులు) వద్ద నీటి క్యాంపులు సైతం నిర్వహిస్తోందన్నారు. నగరంలో గణేష్ శోభయాత్ర జరిగే దారి వెంట ఆయా ప్రాంతాలతో పాటు.. ట్యాంక్ బండ్, డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయం, పరిసర ప్రాంతాల్లో వాటర్ క్యాంపులు ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా మొత్తం 35 లక్షల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఇప్పటికే 3, 5, 7, 9వ రోజుల్లో నిమజ్జనం కోసం ఓఆర్ఆర్ పరిధిలో ఏర్పాటు చేసిన నీటి కొలనుల వద్ద జలమండలి తాగునీటి శిబిరాలను నిర్వహించింది. ఇవే కాకుండా.. అవసరమైన చోట్ల డ్రమ్ముల్లోనూ మంచినీరు అందిస్తామన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా.. సేవలు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నోడల్, రూట్ అధికారుల నియామకం

వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన మంచినీటి శిబిరాల నిర్వహణ, పర్యవేక్షణ, ఇతర సమస్యలు పరిష్కారానికి నోడల్ అధికారుల్ని నియమించినట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. అంతే కాకుండా.. ఏరియాకు ఒక రూట్ ఆఫీసర్ ను సైతం నియమించినట్లు పేర్కొన్నారు. అలాగే, మంచినీటి శిబిరాల్లో భక్తులకు మంచినీటిని అందించేందుకు 24 గంటలు షిఫ్టులవారీగా సిబ్బందిని అందుబాటులో ఉంచుతారు. రద్దీని బట్టి కొన్ని ప్రాంతాల్లో 24 గంటలు, మరికొన్ని ప్రాంతాల్లో 48 గంటల పాటు మంచినీటి శిబిరాల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. రానున్న 72 గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు క్లోరిన్ లెవెల్స్ పరీక్షించాలన్నారు. భక్తుల రద్దీని బట్టి తాగునీటి వసతి కల్పించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు.. అవసరమైన సమయాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాలని చెప్పారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు లేకుండా.. ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సివర్ జెట్టింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎలాంటి సమస్యలు రాకుండా.. పోలీసు, జీహెచ్ఎంసీ, హైడ్రా, నిర్వహణ కమిటీలతో సమన్వయం చేసుకోవాలన్నారు. అటు మిలాద్ ఉన్ నబీ పండగకు ఏర్పాట్లపైనా ఎండీ సమీక్షించారు.

నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసే అన్నదాన శిబిరాలకు ఉచితంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసింది. జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ టీమ్(క్యూఏటీ)లు ఎప్పటికప్పుడు వాటర్ క్యాంపుల్లో మంచినీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు క్లోరిన్ లెవల్స్ తగిన మోతాదులో ఉండేలా చూస్తున్నాయి. గణేష్ నిమజ్జన శోభయాత్ర జరిగే అన్ని రూట్లలో ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా వాటర్ లీకేజీలు, సివరేజీ ఓవర్‌ఫ్లోలు లేకుండా జలమండలి ముందస్తు నిర్వహణ చర్యలు చేపట్టింది.

# 7న గజ్వేల్ ప్రెస్ క్లబ్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి.




**రాయపోల్ సెప్టెంబర్ 05.** ఈనెల ప్రజ్ఞాపూర్ లో ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ హాల్లో జరిగే గజ్వేల్ ప్రెస్ క్లబ్ 25 ఏళ్ల రజతోత్సవ సభను విజయవంతం చేయాలని గజ్వేల్ ప్రెస్ క్లబ్ సభ్యులు గల్వ మహేందర్ రెడ్డి. లక్ష్మీనారాయణ గౌడ్. నాగ వెంకట్ రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మండల కేంద్రంలోమాట్లాడుతూ గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఏర్పడి ఇరవై ఐదు ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభ వేడుకలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 7న ప్రజ్ఞాపూర్ లోని ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ లో జరిగే రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఇరవై ఐదు సంవత్సరాల పాటు గజ్వేల్ ప్రెస్ క్లబ్ చేపట్టిన అనేక సామాజిక. ప్రజా ఉద్యమాలతో పాటు ప్రజల పక్షాన ఎన్నో వార్త కథనాలు రాసి ప్రజల హృదయాల్లో నిలిచిన ఎంతోమంది జర్నలిస్టు ఉన్నారని గుర్తు చేశారు.నాటి జర్నలిస్ట్ ల పాత్ర గురించి రజతోత్సవ సభ వేడుకలో వక్తలు ప్రసంగించడం జరుగుతుందని వారు గుర్తు చేశారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఏర్పడి ఇరువై ఐదు ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలను విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ రజతోత్సవాల కార్యక్రమానికి టి యు డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అల్లితో పాటు పలువురు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి యువత. ఉద్యోగులు. ఉపాధ్యాయులు. కార్మికులు. కళాకారులు. ప్రజా ప్రతినిధులు తరలివచ్చి జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేము నరేంద్రను కలిసిన తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 5 సమయం న్యూస్ కె.బి.రాజు.:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య సలహాదారు వేము నరేంద్రను శుక్రవారం మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ కలుసుకొని అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా జరిపేటి జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మేలు జరుగుతుందని. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీని కంచుకోటగా మార్చే దిశలో పని చేస్తున్నామని ఆయన తెలిపారు, నిరుపేదలకు ప్రభుత్వ హామీ మేరకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని ఆయన వేము నరేంద్రను కోరారు, ఆయన వెంబడి వడ్డెర సంఘం ముఖ్య నాయకులు. సత్యనారాయణ. రాజు ఎత్తరి అత్తయ్య. ఓర్సు కృష్ణ తదితరులు ఉన్నారు

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను



**కొడంగల్,సెప్టెంబర్,05-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలను మైనార్టీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం జామే మజ్జిద్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అదే విధంగా ముస్లిం స్మశాన వాటికలో ముస్లిం సోదరులు మొక్కలు నాటారు. సాయంత్రం వేళలో పట్టణంలోని మక్కా, జామే మస్జిద్లలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రేవంతన్న బతుకమ్మ కానుక.. ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ..




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 5 సమయం న్యూస్, :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బతుకమ్మ పండుగ కానుకగా మహిళలకు చీరల పంపిణీ నిర్ణయం తీసుకుంది.పండుగ పూట ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం నింపే 'రేవంతన్న బతుకమ్మ కానుక' తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం @Congress4TS శుక్రవారం ఎక్స్ వేదిక వెల్లడించింది. ఇందిరా మహిళా శక్తి చీరలు.. గౌరవం, సంతోషం, స్వాభిమానానికి ప్రతీక అని పేర్కొంది. ప్రతి మహిళకు రెండు నాణ్యమైన చీరలు, ఒక్కొక్కటి రూ. 800 విలువ గలవి అని తెలిపింది. సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ చేయనున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆడబిడ్డల బతుకమ్మ వేడుకలకు కొత్త వెలుగు. 6000 మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తూ చేనేత రంగాన్ని ప్రజా ప్రభుత్వం కాపాడుతోందని తెలిపింది. ఒకవైపు పండుగ ఆనందం, మరోవైపు చేనేతకు ఊపిరి, ఇదే కాంగ్రెస్ ప్రజా సర్కార్ ప్రత్యేకత అని ఎక్స్‌లో తెలంగాణ కాంగ్రెస్ బతుకమ్మ చీరల ఫోటోలను పంచుకుంది.

## వైభవంగా మహాగణపతి నిమజ్జనం



**అంబర్‌పేట్, సెప్టెంబర్ 5 (సమయం న్యూస్):** న్యూ పటేల్ నగర్‌లోని స్ఫూర్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు రూ. 43,500కి లడ్డూను కైవసం చేసుకున్నారు.కార్యక్రమంలో స్కూలు సిబ్బంది, స్ఫూర్తి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దయామయుడు కలియుగ దాన కర్ణుడు నక్క శ్రీనివాస్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు



**హయత్‌నగర్: సెప్టెంబర్ 05 (సమయం న్యూస్ )** దయా హృదయుడు, కలియుగ దాన కర్ణుడు నక్క శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా కుసుమం, భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భమై సరస్వతి దేవి, రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, హాజరైన వారికి తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నిరుపేదలకు విద్య అందించాలన్న తపనతో శ్రీనివాస్ యాదవ్ స్వయంగా హయత్‌నగర్, సాహెబ్‌నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్స్ ను దత్తత తీసుకుని, ప్రొజెక్టర్లు, కంప్యూటర్లు అందజేసి, పాఠశాలలను సుందరీకరించిన విషయం తెలిసిందే. కరోనా సమయంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలంటీర్లతో కలిసి వైద్య సేవలు అందించడం, నిరుపేదల వివాహాలకు చేయూతనివ్వడం, విద్యార్థుల కోసం భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను ప్రోత్సహించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.అదేవిధంగా తలసేమియా బాధిత పిల్లల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన నిస్వార్థ సేవలు కొనియాడుతూ పాల్గొన్నవారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంలో కామినేని హాస్పిటల్స్ వారు అందిస్తున్న తలసీమియా ఉచిత వైద్యసేవలకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీనివాస్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, స్వదేశీభూషణ్ అవార్డు గ్రహీత డా.టి.సురేందర్, కామినేని పిఆర్ఓ యాదగిరి, సైదులు, సాహెబ్‌నగర్ హెడ్‌మాస్టర్ దినేశ్, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రాధాకృష్ణ, దినదయాల్, సరీత, బాలూ, పవన్‌కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ విజయవంతం




**హైదరాబాద్, క్రీడా ప్రతినిధి సెప్టెంబర్ 5:** హైదరాబాద్ హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నాలుగు, ఐదు తేదీల్లో జరిగిన యోనెక్స్ సన్‌రైజ్ 79వ దక్షిణ జోన్ ఇంటర్ స్టేట్ ఇండివిడ్యువల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లు శుక్రవారం ఆసక్తికరంగా సాగాయి. పురుషుల సింగిల్స్‌లో తమిళనాడు ఆటగాడు సంజీవి ఎస్. రుత్విక్ టైటిల్ దక్కించుకోగా, కేరళకు చెందిన కే. గోవింద్ రన్నరప్‌గా నిలిచాడు. మహిళల సింగిల్స్‌లో కర్ణాటక ప్లేయర్ మణిముత్తు షైనా విజేతగా, అదే రాష్ట్రానికి చెందిన రాజేష్ లక్ష్య రన్నరప్‌గా నిలిచింది.పురుషుల డబుల్స్‌లో ఆంధ్రప్రదేశ్ జోడీ వీ. వెంకట హర్షవర్ధన్ రాయుడు - కోడె విష్ణు కేదార్ కప్ సాధించగా, పుదుచ్చేరి జంట రన్నరప్‌గా నిలిచింది.మహిళల డబుల్స్‌లో తమిళనాడు జంట రామసామి రిదువర్షిణి - సిక్కందర్ సానియా గెలుపొందగా, తెలంగాణ ఆటగాళ్లు అలీషా మహ్మూద్ - ఖడ్కేకర్ వైష్ణవి రన్నరప్‌గా నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆంధ్రప్రదేశ్ జంట హర్షవర్ధన్ రాయుడు - కన్దేరి నవ్య టైటిల్ గెలుచుకోగా, కర్ణాటకకు చెందిన ప్రకాశ్‌రాజ్ - కర్నికశ్రీ రన్నరప్‌గా ముగించారు. అండర్-19 విభాగంలో బాయ్స్ సింగిల్స్: తమిళనాడు ఆటగాడు జి. సుగి సాయి బాలసింహా విజేతగా నిలిచాడు. గర్ల్స్ సింగిల్స్: కర్ణాటకకు చెందిన మణిముత్తు షైనా ద్విరత్నం సాధించింది. బాయ్స్ డబుల్స్‌లో ఆంధ్రప్రదేశ్ జంట తిప్పన చరణ్‌రామ్ - వీరంరెడ్డి హరికృష్ణ విజేతలుగా నిలిచారు. గర్ల్స్ డబుల్స్: ఆంధ్రప్రదేశ్ కవలలు దేవనబోయిన దీపిక - దేవనబోయిన శ్రావంతి టైటిల్ కైవసం చేసుకున్నారు. మిక్స్‌డ్ డబుల్స్: కర్ణాటక ఆటగాళ్లు బాప్టిస్ట్ ఆంజెన్ క్రిస్ - ఎ.ఎస్. మౌనిత విజేతలుగా నిలిచారు.మొత్తం విభాగాల్లో తలపడ్డ పోటీలు రసవత్తరంగా సాగగా, దక్షిణ జోన్ ప్రతిభావంతులు మరోసారి తమ మెప్పు చాటుకున్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బాయ్ జనరల్ సెక్రటరీ సజయ్ మిశ్రా, ఎంపీ జనరల్ సెక్రటరీ అనిల్ చోక్లే, జాయింట్ సెక్రటరీ ఈవెంట్స్ అండ్ ప్రోటోకాల్ యు వి ఎన్ బాబు, బ్యాట్ కోశాధికారి కానూరి వంశీధర్, బ్యాక్ అడ్వైజర్ లక్ష్మణ్, హెచ్ జి బి ఏ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, బ్యాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు హాజరై క్రీడాకారులకు బహుమతులను అందజేశారు



# పేద ప్రజల అభివృద్దే మోదీ లక్ష్యం

- జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు ఆర్థిక లాభాలు
- మండల అధ్యక్షుడు పడిగదాసు



**వెల్దుర్తి, సెప్టెంబర్ 5, ( సమయం న్యూస్):** వెల్దుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు పడిగే దాసు, ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి బిజెపి నాయకులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్, కర్రె వెంకటేశం,పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రకోటపై చెప్పిన మాటను నిలబెట్టుకున్న మన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు.కొత్త జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలందరికీ మరింత ఆర్థిక లాభాలు చేకూరుతాయని,ఇది

రైతు నుండి విద్యార్థి వరకు,వ్యాపారి నుండి వినియోగదారు వరకు, అందరికీ ఊరట ఇచ్చే సంస్కరణలు, కేవలం పన్ను సంస్కరణ కాదు.వికసిత భారత్ కోసం బలమైన అడుగులు అన్నారు. నిత్యవసర వస్తువులు, ఇరిగేషన్ పరికరాలు, ఆటో ఎలక్ట్రానిక్ పరికరాల జీఎస్టీ స్లాబ్ రేట్లు తగ్గాయని అన్నారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పడిగదాసు, జిల్లా నాయకుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు బాలకిషన్ నాగరాజు, మండల నాయకులు కర్రె వెంకటేశం, శివరాములు, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా మూడోసారి లడ్డూను సొంతం చేసుకున్న మాజీ సర్పంచ్



**పటాన్ చెరు, సెప్టెంబర్ 5,(సమయం) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన మహా ప్రసాద లడ్డూ వేలం గ్రామంలో విశేష ఆకర్షణగా నిలిచింది. భక్తులు, గ్రామ ప్రజలు భారీగా హాజరైన ఈ కార్యక్రమంలో ఉత్సాహపూర్వకంగా బిడ్డింగ్ కొనసాగింది. చివరకు జరిగిన తీవ్ర పోటీ మధ్య మాజీ సర్పంచ్ మేడిపల్లి మురళి రూ. 2,55,000 కు లడ్డూను సొంతం చేసుకున్నారు.ఇప్పటికే గత రెండు సంవత్సరాలుగా వరుసగా లడ్డూను గెలుచుకున్న మురళి, ఈసారి కూడా విజయాన్ని సాధించడం విశేషంగా నిలిచింది. వరుసగా మూడోసారి లడ్డూను గెలుచుకోవడంతో ఆయన పేరు గ్రామంలో మరింత చర్చనీయాంశమైంది. గణపతి ప్రసాదాన్ని పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన మురళి, ఇది తమ కుటుంబానికి, గ్రామ ప్రజలకు గణేశుడి ఆశీస్సులుగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొని లడ్డూ వేలాన్ని ఘనవంతం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మురళిని అభినందిస్తూ, భక్తి, సేవా భావంతో గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు.

# ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా తొలి వన్డే సిరీస్ విజయం

## 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా గెలుపు



దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించింది. 27 సంవత్సరాలలో తొలిసారిగా, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. టెంబా బావుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు ఈ గొప్ప ఘనతను సాధించింది. లార్డ్స్‌లోని చారిత్రాత్మక మైదానంలో జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో, దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌ను దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుచుకుంది. 1998 తర్వాత ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం ఇది. 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఇంగ్లాండ్ గడ్డపై దక్షిణాఫ్రికా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను గెలుచుకోవడానికి నాయకత్వం వహించిన కెప్టెన్‌గా టెంబా బావుమా ఇప్పుడు నిలిచాడు. దక్షిణాఫ్రికా చివరిసారిగా 1998లో ఆడమ్ హోలియోకే జట్టును 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ప్రస్తుత విజయానికి ముందు ఆ జట్టు 2008, 2012, 2017, 2022లో ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వన్డే సిరీస్‌లను కోల్పోయారు. మే 1998లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-1 తేడాతో గెలుచుకుంది. ఆ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. ఆ తర్వాత చివరి మ్యాచ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలుచుకోవడం ద్వారా ఇంగ్లాండ్ తన గౌరవాన్ని కాపాడుకుంది. ఇంగ్లాండ్ జట్టు మరోసారి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను తన సొంత మైదానంలో కోల్పోయింది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్‌ను గెలవడం ద్వారా తన గౌరవాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. సిరీస్‌లోని చివరి మ్యాచ్ సెప్టెంబర్ 7న సౌతాంప్టన్‌లో జరుగుతుంది. గురువారం రాత్రి లండన్‌లో ముగిసిన రెండో వన్డే మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 13.1 ఓవర్లలో 73 పరుగుల భాగస్వామ్యం ఉంది. రికెల్టన్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ టెంబా బావుమా కేవలం నాలుగు పరుగులు చేసి ఔటయ్యాడు. ఐడెన్ మార్క్రామ్ 64 బంతుల్లో ఒక సిక్స్, ఆరు ఫోర్ల సహాయంతో 49 పరుగులు చేశాడు. గొప్ప ఆరంభం ఉన్నప్పటికీ, దక్షిణాఫ్రికా జట్టు 19 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక్కడి నుంచి మాథ్యూ బ్రీట్జ్కే ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ద్వారా జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. బ్రీట్జ్కే 77 బంతుల్లో 85 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. దీంతో పాటు, స్టబ్స్ 58 పరుగులు సాధించగా, డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు జట్టు ఖాతాలోకి చేర్చాడు. ఇంగ్లాండ్ తరపున జోఫ్రా ఆర్చర్ అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ రెండు విజయాలు సాధించాడు. వీటితో పాటు, జాకబ్ బెథెల్ ఒక వికెట్ తీశాడు. దీనికి ప్రతిస్పందనగా, ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు తరపున జోస్ బట్లర్, జో రూట్ 61-61 పరుగులు సాధించగా, జాకబ్ బెథెల్ 58 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను గెలిపించలేకపోయాడు. దక్షిణాఫ్రికా తరపున నాంద్రే బర్గర్ మూడు వికెట్లు పడగొట్టాడు. కేశవ్ మహరాజ్ రెండు విజయాలు సాధించాడు.



## చరిత్ర సృష్టించిన సబలెంకా

### ఫైనల్‌కు దూసుకెళ్లిన అరీనా సబలెంకా

ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్‌లో టాప్ సీడ్ బెలారస్ బ్యూటీ అరీనా సబలెంకా ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-3, 6-4 తేడాతో నాలుగో సీడ్ జెస్సికా పెగులాను ఓడించింది. ఈ గెలుపుతో వరుసగా మూడు సార్లు యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన ప్లేయర్‌గా సబలెంకా రికార్డ్ నమోదు చేసింది. 2023, 2024తో పాటు తాజా ఎడిషన్‌లోనూ సబలెంకా ఫైనల్ చేరింది. గతేడాది జరిగిన ఫైనల్లోనూ పెగులాను సబలెంకా చిత్తు చేసింది. మరోసారి పెగులాపై పై చేయి సాధించింది. ఫైనల్లో విజయం సాధిస్తే యూఎస్ ఓపెన్‌లో హ్యాట్రిక్ టైటిల్స్ గెలిచిన రెండో ప్లేయర్‌గా నిలుస్తుంది. 2012-2014 మధ్య అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా మూడు టైటిళ్లు గెలిచింది. పెగులాతో 2 గంటల 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సబలెంకా తొలి సెట్‌ను కోల్పోయింది. ఈ సెట్‌లో సబలెంకా అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. రెండో సెట్‌లో పుంజుకున్న ఈ వరల్డ్ నెంబర్ 1 ప్లేయర్..తనకే సాధ్యమైన పవర్‌ఫుల్ గేమ్‌తో పెగులాను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి వరకు ఆధిక్యం కాపాడుకొని సెట్‌ను సొంతం చేసుకుంది. ఆఖరి సెట్‌లో బ్రేక్ పాయింట్స్ సాధించిన సబలెంకా సునాయస విజయాన్నందుకొని ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా 8 ఏస్‌లతో పాటు 43 విన్నర్లు కొట్టగా.. నాలుగు డబుల్ ఫాల్ట్స్ చేసింది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాలు రాగా.. మూడింటిని ఖాతాలో వేసుకుంది. మరోవైపు పెగులా 3 ఏస్‌లతో పాటు 21 విన్నర్లు కొట్టింది. 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 32 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాల్లో రెండింటిని మాత్రమే సొంతం చేసుకుంది. సబలెంకా మొత్తం 90 పాయింట్స్ రాబట్టగా.. పెగులా 88 పాయింట్స్‌కే పరిమితమైంది. సబలెంకా 16 గేమ్స్ గెలిస్తే.. పెగులా 13 గేమ్స్ గెలిచింది. ఆదివారం జరిగే ఫైనల్లో సబలెంకా.. అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో తలపడనుంది.

## ప్రపంచకప్ 2027 నుంచి ఇంగ్లండ్ ఔట్..?




ఒకప్పుడు వన్డే క్రికెట్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపించిన ఇంగ్లండ్ జట్టు ఇప్పుడు కష్టాల్లో పడింది. 2019లో వన్డే ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్, 2027లో జరగబోయే ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించలేని ప్రమాదంలో చిక్కుకుంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దారుణంగా పడిపోవడమే దీనికి ప్రధాన కారణం. 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన అందరినీ నిరాశపరిచింది. ఆ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్, లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఆ తర్వాత కూడా వన్డే క్రికెట్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. దీని ఫలితంగా ఐసీసీ వార్షిక వన్డే ర్యాంకింగ్స్‌లో ఆ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోయింది. 2027 ప్రపంచకప్ ఆతిథ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. వాటితో పాటు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-8లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫై అవుతాయి. ప్రస్తుతం ఇంగ్లండ్ ఎనిమిదో స్థానంలో ఉన్నప్పటికీ, జింబాబ్వే, దక్షిణాఫ్రికాకు ఆతిథ్యం హోదాలో స్థానం కల్పిస్తే, ఇంగ్లండ్ తొమ్మిదో స్థానానికి పడిపోతుంది. దీంతో నేరుగా ప్రపంచకప్‌కు అర్హత లభించదు. ఇంగ్లండ్ ఆటగాళ్లు టెస్టు, టీ20 ఫార్మాట్‌లకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, వన్డే క్రికెట్‌పై దృష్టి పెట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఒక సంవత్సరంలో ఇంగ్లండ్ కేవలం మూడు వన్డేలు మాత్రమే గెలిచి, పేలవమైన గెలుపు/ఓటమి నిష్పత్తిని నమోదు చేసుకుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఇంగ్లండ్ 2027 ప్రపంచకప్‌లో చోటు కోసం క్వాలిఫయర్స్ ఆడాల్సి వస్తుంది. ప్రపంచ క్రికెట్‌లో ఒకప్పుడు నెంబర్ వన్ జట్టుగా వెలిగిన ఇంగ్లండ్ ఇప్పుడు ఎదుర్కొంటున్న ఈ సంక్షోభం, అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జట్టు యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకుని, ఆటగాళ్లలో వన్డే క్రికెట్‌పై ఆసక్తి పెంచడం అవసరం. లేకపోతే, ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో ఇది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.



## రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్

భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడానికి చాలా మంది ఆటగాళ్ళు తరచుగా ఇబ్బంది పడుతుంటారు. జట్టులో చోటు సంపాదించాలంటే, ఆటగాళ్ళు దేశీయ, ఐపీఎల్‌లో సత్తా చాటాల్సి ఉంటుంది. తద్వారా వారు భారత జట్టులో చోటు సంపాదించగలరు. ఇంతలో, ఓ ఆటగాడు దులీప్ ట్రోఫీ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, ఈ ఆటగాడు భారత జట్టులో చోటు సంపాదించలేకపోతున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న 2025 దులీప్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్లో వెస్ట్ జోన్ బ్యాట్స్‌మన్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి తిరిగి తీసుకువచ్చి బలమైన స్థితికి తీసుకువచ్చాడు. అతని ఇన్నింగ్స్ వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి రక్షించి బలమైన స్థితిలో ఉంచడానికి పనిచేసింది. ఈ సమయంలో రుతురాజ్ గైక్వాడ్ బౌండరీల వర్షం కురిపించాడు. కానీ, చివరికి అతనికి మ్యాచ్ మధ్యలో ఊహించని సంఘటన చోటు చేసుకోవడంతో అతని హృదయాన్ని ముక్కలు చేసేసింది. దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో, వెస్ట్ జోన్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అయితే, జట్టుకు చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్లు త్వరగా పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. జట్టు స్కోరు రెండు వికెట్లు కోల్పోయి 10 పరుగులు మాత్రమే అయింది. జట్టు ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించింది. ఇటువంటి పరిస్థితిలో, రుతురాజ్ గైక్వాడ్ క్రీజులోకి అడుగుపెట్టి తన బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తించాడు. అతను మొదట వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఆర్య దేశాయ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పారు. దేశాయ్ 40 పరుగులు అందించగా, గైక్వాడ్ నిరంతరం పరుగులు చేస్తూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత, గైక్వాడ్‌కు శ్రేయాస్ అయ్యర్ మద్దతు లభించింది. అయితే, అయ్యర్ ఎక్కువ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. 28 బంతుల్లో 25 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. కానీ ఈలోగా, గైక్వాడ్ పరుగులు సాధించే వేగాన్ని కొనసాగించి తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ చాలా సంయమనంతో బ్యాటింగ్ చేసి 131 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో నిరంతరం ఫోర్ల వర్షం కనిపించింది. సెంచరీ చేరుకునే సమయంలో అతను 16 ఫోర్లు కొట్టాడు. టీ సమయం వరకు, అతను అజేయంగా 121 పరుగులతో ఆడుతూ జట్టును బలమైన స్థితికి తీసుకెళ్లాడు. సెషన్ మారిన తర్వాత కూడా గైక్వాడ్ తన అద్భుతమైన ఆటను కొనసాగించాడు. స్ట్రైక్‌ను రొటేట్ చేస్తూ పెద్ద షాట్లు కూడా కొట్టాడు. చివరికి, అతను 206 బంతుల్లో 184 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 25 ఫోర్లు, ఒక సిక్సర్ వచ్చాయి. అయితే, అతను డబుల్ సెంచరీకి చాలా దగ్గరగా ఆగిపోయాడు. కేవలం 16 పరుగుల దూరంలో ఉన్నాడు. అతన్ని సరాన్ష్ జైన్ అవుట్ చేశాడు. గైక్వాడ్ ఇన్నింగ్స్ కారణంగా, వెస్ట్ జోన్ పేలవమైన ఆరంభం ఉన్నప్పటికీ పెద్ద స్కోరు సాధించడానికి పునాది వేసింది. ప్రారంభ ఎదురుదెబ్బల తర్వాత అతని సహకారం నిర్ణయాత్మకంగా నిరూపితమైంది. అతను అవుట్ అయ్యే సమయానికి, వెస్ట్ జోన్ స్కోరు బలమైన స్థానానికి చేరుకుంది. ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. రుతురాజ్ గైక్వాడ్ ఈ ప్రదర్శన దేశీయ క్రికెట్‌లో అతని స్థిరత్వాన్ని చూపిస్తుంది. దీనికి ముందు కూడా, అతను పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో అతనికి ఎక్కువ అవకాశం లభించకపోయినా, దులీప్ ట్రోఫీలో ఈ ఇన్నింగ్స్ అతని ఫామ్, ఫిట్‌నెస్‌కు స్పష్టమైన సూచన.

## హార్దిక్ పాండ్య ఓ అరుదైన రికార్డు సాధించే ఛాన్స్



2025 ఆసియా కప్ టోర్నమెంట్ మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. దుబాయ్ వేదికగా టీ20 ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 10న భారత్ తమ తొలి మ్యాచ్‌లో యుఏఈతో తలపడనుంది. అయితే ఈ టోర్నీలో టీమ్ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య ఓ అరుదైన రికార్డు సాధించే ఛాన్స్ ఉంది. ఆ ఘనత అందుకుంటే భారత తొలి క్రికెటర్?గా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. హార్దిక్ పాండ్య 2016లో టీ20తోనే అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 9ఏళ్లుగా భారత జట్టులో కీలక ప్లేయర్?గా రాణిస్తున్నాడు. బ్యాటుతోపాటు, బంతితోనూ అద్భుతాలు సృష్టించి టీమ్ఇండియా అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అలా ఇప్పటిదాకా అంతర్జాతీయ టీ20 కెరీర్?లో 114 మ్యాచ్?ల్లో భారత్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో ఇప్పటిదాకా 1812 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే బౌలింగ్?లో 94 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్? తర్వాత దాదాపు మూడు నెలల తర్వాత హార్దిక్ పాండ్య బరిలోకి దిగనున్నాడు. ఆసియా కప్?లో కీలక ఆల్?రౌండర్?గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ఈ క్రమంలోనే పాండ్యను ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఈ టోర్నీలోనే ఆ ఘనత అందుకునే అవకాశం ఉంది. పాండ్య ఇంకో 6 వికెట్లు పడగొడితే 100 టీ20 వికెట్లు పూర్తి చేసుకుంటాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20 కెరీర్?లో భారత్? తరఫున 1000 పరుగులు, 100 వికెట్లు పూర్తి చేసిన ఏకైక క్రికెటర్?గా రికార్డుల్లోకెక్కుతాడు. ఇదివరకు భారత్? నుంచి ఏ క్రికెటర్ కూడా టీ20ల్లో ఈ ఘనత సాధించలేదు. కానీ అరంగేట్రం చేసిన తొమ్మిదేళ్లకే చరిత్ర సృష్టించే అవకాశం పాండ్య ముంగిట ఉంది. పాండ్య ఈ ఘనత అందుకుంటే, ప్రపంచంలో ఈ రికార్డు సాధించిన మూడో క్రికెటర్?గానూ నిలుస్తాడు. ఇంటర్నేషనల్ టీ20ల్లో ఇప్పటివరకు బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్, ఆఫ్ఘనిస్థాన్ ఆల్?రౌండర్ మహ్మద్ నబీ మాత్రమే 1000ం పరుగులతోపాటు, 100ం వికెట్లు పడగొట్టిన ప్లేయర్లుగా ఉన్నారు. దీంతో పాండ్య 100 వికెట్ల మైలురాయి అందుకోగానే, ప్రపంచంలోనే ఇంతటి అరుదైన ఘనత సాధించిన మూడో క్రికెటర్?గా రికార్డు సృష్టిస్తాడు. కాదా, ఈ టోర్నీలో టీమ్ఇండియా లీగ్, సూపర్ 4 స్టేజ్?లో కలిసి ఐదు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉంది. సెమీస్, ఫైనల్?కు చేరుకుంటే ఇంకా ఎక్కువ మ్యాచ్?లు ఆడుతుంది. అయితే ఈ రికార్డుకు పాండ్య కేవలం 6 వికెట్ల దూరంలోనే ఉన్నాడు. దీంతో ఆరు వికెట్లు పడగొట్టడం పాండ్యకు పెద్ద కష్టమేమీ కాదు. అందుకే ఈ టోర్నీలోనే హార్దిక్ ఈ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. ఆసియా కప్ టోర్నీలో పాల్గొనేందుకు టీమ్ఇండియా ప్లేయర్లు ఇప్పటికే యూఏఈ చేరుకోగా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ గురువారం యూఏఈ బయల్దేరారు. ఈ ఇద్దరూ ముంబయి ఎయిర్?పోర్టులో కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి.




# ఫుల్ జోష్‌లో మన శంకర వరప్రసాద్ గారు

## తాజా షూటింగ్ షెడ్యూల్ విడుదల



అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్రకథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. చిరుతో పాటు- ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌తో ఉంది. తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం షేర్ చేసింది. కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇప్పటికే ఈ సినిమా కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో షెడ్యూల్‌ను ప్రారంభించారు. నేటి నుంచి సెప్టెంబర్ 19 దాకా చిత్రీకరణ జరగనుంది. ఇందులో రెండు పాటలు చిత్రీకరించనున్నట్లు- టీమ్ తెలిపింది. ఇవి కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని పేర్కొంది. సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు- టీమ్ తెలిపింది. వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. తాజాగా సాహు గారపాటి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి నిర్వహించనున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు- తెలిపారు ఇక వచ్చే ఏడాది చిరంజీవి వరుసగా రెండు సినిమాలతో అలరించనున్నారు. ఏడాది ప్రారంభంలో సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో సందడి చేసేందుకు సిద్ధమవుతుండగా.. వేసవిలో 'విశ్వంభర'తో పలకరించనున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' ముస్తాబవుతోంది. ఇందులో వీఎఫ్ఎక్స్‌కు అధిక ప్రాధ్యానత ఉండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో 5 శాతం మాత్రమే వీఎఫ్ఎక్స్ ఉపయోగించారు. 'విశ్వంభర'లో చిరు సరసన త్రిష కనిపించనుండగా.. 'మన శంకర వరప్రసాద్‌గారు'లో నయనతార నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో వీటిపై అంచనాలు నెలకొన్నాయి.

## కాంతారా-2లో రిషబ్ యాక్షన్ సన్నివేశాలు



కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు. ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు- యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టు-లోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటు-లతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు. కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400 కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార చాప్టర్ 1'లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉ ఒడనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార'.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార 2'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## మెరిసిపోతున్న అనన్య..

ప్రస్తుతం ప్రపంచ ఫ్యాషన్ ప్రియులను అలరించడానికి GQ ఇండియా బెస్ట్ డ్రెస్డ్ 2025" ఈవెంట్ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఇందులో ప్రత్యేకించి కొంతమంది హీరోయిన్స్ తమ అద్భుతమైన ఆకర్షణతో అందరి దృష్టిని తమ వైపు తిప్పుకున్నారు. ముఖ్యంగా వినూత్నమైన.. సరికొత్త హంగులతో రూపొందించిన ఈ దుస్తులు అటు చూసే ఆడియన్స్ కు కన్నుల విందుగా అనిపించడమే కాకుండా.. వీటిని ధరించిన సెలబ్రిటీలను దేవకన్యలుగా మార్చేశాయని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే తాజాగా ముత్యాలతో చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఒక డ్రెస్ ను ప్రముఖ హీరోయిన్ అనన్య పాండే ధరించింది. ఈ డ్రెస్ ఈమె అందాన్ని మరింత రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. వన్ పీస్ డ్రెస్ గా డిజైన్ చేసిన ఈ ముత్యాల డ్రెస్ థైస్ కనిపించేలా పైకి చాలా అందంగా తయారు చేశారు.. సుమారుగా కొన్ని వేల ముత్యాలను ఈ డ్రెస్ డిజైనింగ్ కోసం ఉపయోగించినట్లు తెలుస్తోంది. అనన్య పాండే ధరించిన ఈ డ్రెస్ చూసి కుర్రాలలో కవిత్వం పుట్టుకొస్తోంది. ముత్యములా కనిపిస్తున్న నిన్ను చూసి చంద్రుడు కూడా సిగ్గుపడతాడేమో సఖి అంటూ ఎవరికి వారు కవిత్వాలు పలికేస్తున్నారు. ఇంకొంతమంది అప్పుడే ముత్యపు దిబ్బ నుండి బయటకు వచ్చావా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే అనన్య పాండే ధరించిన ఈ డ్రెస్ ఆమె అందాన్ని రెట్టింపు చేయడమే కాకుండా ఇలాంటి ఫ్యాషన్ దుస్తులు కూడా ఉంటాయా అని అభిమానుల సైతం నోరెళ్లపెట్టేలా చేస్తోందని చెప్పవచ్చు. ప్రస్తుతం అనన్యకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# పుష్ప తరహాలో గంజాయి స్మగ్లింగ్

## అనుష్క నటించి మెప్పించిన ఘాటి



సున్నితమైన కథలతో సినీప్రియుల్ని అలరించే దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. అనుష్కను యాక్షన్ కోణంలో చూపిస్తూ 'ఘాటి' సినిమాని తీసుకొచ్చారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని తూర్పు కనుమల్లో జరిగే కథ ఇది. అక్కడి ఎత్తయిన పర్వతాల మధ్య ఓ కొండ నీడ మరో కొండపై పడే చోట నాలుగు రకాల గంజాయిలు పెరుగుతాయి. వాటిలో అత్యంత నాణ్యమైనది, ఖరీదైనది శీలావతి రకం. ఆ కనుమల్లో పండే ఈ గంజాయి పంటపై పూర్తి ఆధిపత్యం కాష్టాల నాయుడు (రవీంద్ర విజయ్), కుందుల నాయుడు (చైతన్య రావు) సోదరులదే. కనుమల్లో పండే గంజాయి పంటను ఘాటీ తెగ కూలీలు పోలీసుల కంట పడకుండా అక్రమంగా నాయుడు సోదరుల అడ్డాకు చేరవేస్తే.. దాన్ని వాళ్లు తమ బాస్ మహావీర్ (జిషు సేన్ గుప్తా)కు పంపుతారు. అతని కార్టెల్ దాన్ని దేశ విదేశాలకు అక్రమ మార్గాల్లో ఎగుమతి చేసి సొమ్ము చేసుకోవడం పరిపాటి. అయితే ప్రాణాలకు తెగించి గంజాయిని అక్రమ రవాణా చేసే ఘాటీలకు కష్టానికి తగ్గ ఫలితం, గౌరవం దక్కకపోవడంతో ఆ తెగకు చెందిన దేశీరాజు (విక్రమ్ ప్రభు) ఓ ఆలోచన చేస్తాడు. తన మరదలు శీలావతి (అను)తో పాటు- తోటి ఘాటీలతో కలిసి ఓ కొత్త దందాకు తెర లేపుతాడు. గంజాయిని ద్రవరూపంలోకి మార్చి దేశ విదేశాలకు ఎగుమతి చేయడం మొదలు పెడతారు. అయితే ఈ విషయం నాయుడు సోదరులకు తెలియడంతో ఘాటీలను అంతమొందించేందుకు సిద్ధమవుతారు. ఈ క్రమంలో శీలావతికి జరిగిన అన్యాయమేంటి? నాయుడు సోదరులతో ఆమె ఎలాంటి యుద్ధం చేసిందన్నదే సినిమా కథ. ఇది గంజాయి అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కథగా కనిపించినప్పటికీ.. ప్రధానంగా ఇదొక ప్రతీకార కథ. . నిజానికి ఈ కథ.. దీంట్లోని స్మగ్లింగ్ నేపథ్యాన్ని చూస్తే 'పుష్ప' ఛాయల్లో నుంచి వచ్చిన సినిమాలాగే అనిపిస్తుంది. అయితే అందులో హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ తన సామ్రాజ్యాన్ని అంతకంతకూ విస్తరించుకుంటూ వెళ్లే ప్రయత్నం చేయగా.. ఇందులో కథానాయిక గంజాయి స్మగ్లింగ్ వల్ల జరుగుతున్న అనర్థాల్ని, దారుణాల్ని చూసి ఆ స్మగ్లింగ్‌నే ఆపి తమ తెగతో పాటు ఎంతో మంది ప్రజల్ని కాపాడేందుకు నడుం బిగిస్తుంది. తూర్పు కనుమలు.. అక్కడి కొండల మధ్య సాగే గంజాయి అక్రమ సాగు.. దాన్ని దందాగా చేసుకుని బతికే నాయుడు సోదరులు.. అతనిపైనున్న కార్పొరేట్ ముఠాను చూపిస్తూ కథను ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత ఘాటి తెగను తెరపైకి తెచ్చి వాళ్ల నేపథ్యాన్ని.. గంజాయి స్మగ్లింగ్‌లో వాళ్ల శక్తి సామర్థ్యాల్ని పరిచయం చేశారు. ప్రథమార్ధమంతా ఓ సామాన్య మహిళగా కనిపించిన కథానాయిక పాత్ర.. ద్వితీయార్ధంలో ఆరంభం నుంచే అమ్మోరులా విజృంభించడం ప్రేక్షకుల్లో ఓ జోష్‌ను నింపుతుంది. ఈ క్రమంలో గుహలో నాయుడు ముఠాతో జరిగే యాక్షన్ సీక్వెన్స్, బస్సులో పోలీసు తల తెగ నరికే ఎపిసోడ్ రోమాంచితంగా ఉంటాయి. శీలావతిగా పూర్తి రా అండ్ రస్టిక్ లుక్‌లో అనుష్క ఆకట్టుకుంది. ఆమె ఇంత వరకూ ఈ తరహా పాత్రలో కనిపించలేదు. యాక్షన్ సన్నివేశాల్లోనూ అదరగొట్టింది. విద్యాసాగర్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలాన్నిచ్చాయి. తూర్పు కనుమల అందాల్ని మనోజ్ తన కెమెరాతో చక్కగా ఒడిసిపట్టారు.

# హాస్యాన్ని పండిస్తూ సాగే ప్రేమ కథ

## కొత్త తరహాలో ...లిటిల్ హార్ట్స్



ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న మొట్ట మొదటి థియేట్రికల్ సినిమా 'లిటిల్ హార్ట్స్'. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించగా, ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత కావడం విశేషం. అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్ తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారితీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది. దాంతో ఈ జంట ప్రేమకథలో ఓ పెద్ద మలుపు తీసుకుంటుంది. స్కూల్ డేస్‌లోనూ... కాలేజీలోనూ మొగ్గ తొడిగిన ప్రేమకథలతో తరచూ సినిమాలు వస్తూనే ఉంటాయి. క్యాంపస్ స్టోరీలుగా, రొమాంటిక్ కామెడీ కథలుగా అవి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. వాటికి భిన్నంగా కోచింగ్ సెంటర్ నేపథ్యంలో సాగే ప్రేమకథతో ఈ చిత్రం రూపొందింది. ట్రైలర్‌లో చెప్పినట్టే అంతగా చదువు అబ్బని ఓ అబ్బాయి, అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. చాలా సింపుల్‌గానే ఉంటుంది. కానీ, కావల్సినంత ఫన్‌ని పండిస్తుంది. యువతరం నేపథ్యంలో సాగే ఇలాంటి సరదా సరదా సినిమాలు ఈ మధ్య కాలంలో రాలేదు. హీరోకి ముందే ఓ ప్రేమకథ ఉన్నా... హీరోయిన్‌కి దగ్గరయ్యేందుకు అతను చేసే ప్రయత్నాలే ప్రధానంగా ప్రథమార్ధం సాగుతుంది. తన కొడుకు గురించి ఐఐటీ-, ఎన్ఐటీ- అంటూ పెద్ద పెద్ద కలలు కని, నిరాశచెందే ఓ ఫస్ట్రేటెడ్ తండ్రిగా రాజీవ్ కనకాల.. అంతే ఫస్ట్రేషన్‌తో కనిపించే హీరో ఫ్రెండ్ మధు (జయకృష్ణ) చేసే సందడి ప్రథమార్ధానికి హైలైట్. కాత్యాయని పాట చుట్టూ అల్లిన సన్నివేశాలు ద్వితీయార్ధానికి మరింత బలాన్ని ఇచ్చాయి. రచనలో ఉన్న బలం అది. హీరోయిన్ ఇంట్లో సన్నివేశాలు, హీరో తమ్ముడు చేసే అల్లరి, బాహుబలి రిజల్ట్‌ని హీరోహీరోయిన్ల ప్రేమకథతో ముడిపెడుతూ సినిమాని నడిపించిన తీరు... ఇలా ప్రతి ప్రయత్నం, ప్రతి పాత్ర నవ్వులు పంచేదే. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన హాస్యం ఈ సినిమాకి కలిసొచ్చే మరో అంశం.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**